

అదే ఉధృతి

కృష్ణానదికి కొనసాగుతున్న వరద

ఈనెల 28 వరకు ఇదే పరిస్థితి



పులిగడ్డ ఆక్విడెక్టు వద్ద వరద

కృష్ణానదికి వరద ఉధృతి కొనసాగుతోంది. బుధవారం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి 4.64 లక్షల క్యూసెక్కుల నీరు వదిలారు. గురువారం నాటికి 5.25 లక్షల క్యూసెక్కులకు చేరుతుందని అంచనా. వరద ఉధృతి పెరుగుతుండటంతో ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరికను బుధవారం కూడా కొనసాగించారు. ఈనెల 28 వరకు బ్యారేజీకి రోజుకు 5 లక్షల క్యూసెక్కులకుపైగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. - మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి

స్మార్ట్‌గా రేషన్



రేషన్ డీలర్లకు స్మార్ట్ ఈ-పోస్ మిషన్ల పంపిణీ

- అత్యాధునిక ఫీచర్లతో వేగంగా రేషన్ సరఫరా
- నెట్‌వర్క్ సమస్యకు, రద్దీకి చెక్ పెట్టేందుకే..
- త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు కూడా..
- సంతోషం వ్యక్తం చేస్తున్న రేషన్ డీలర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : రేషన్ కార్డుదారులకు ఇక స్మార్ట్‌గా రేషన్ పంపిణీ జరగనుంది. త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులు రాబోతున్న తరుణంలో బుధవారం ఉమ్మడి కృష్ణాజిల్లాలో రేషన్ డీలర్లకు స్మార్ట్ ఈ-పోస్ యంత్రాలు అందజేశారు. గతంలో కీప్యాడ్ ఈ-పోస్‌ల స్థానంలో సరికొత్త టచ్‌స్క్రీన్ ఈ-పోస్‌లను ప్రభుత్వం పంపిణీ చేసింది. పాత ఈ-పోస్‌ల కంటే మంచి ఫీచర్లతో పాటు వేగంగా పనిచేయడం వీటి ప్రత్యేకత. త్వరలో ప్రభుత్వం అందజేయనున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఈ స్మార్ట్ ఈ-పోస్ యంత్రాల్లో స్వైపింగ్ చేయాలి. పాతకాలపు కీ ప్యాడ్ ఈ-పోస్ యంత్రాలు సరిగ్గా మిగతా 6లో..

మస్టర్ల మస్కా

మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో చిత్రాలెన్నో..

- పనిచేయని పారిశుధ్య కార్మికులకు హాజరు
- 50 మందికి పైగా కార్మికుల పేరిట జీతాలు డ్రా
- ఇన్‌చార్జి హెల్త్ ఇన్‌స్పెక్టర్‌పై ఆరోపణలు
- తప్పును కప్పిపుచ్చేందుకు తెరవెనుక ప్రయత్నాలు
- అధికారుల విచారణలో బయటపడుతున్న నిజాలు



మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం

మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పారిశుధ్య కార్మికులు పనిచేయకున్నా.. చేసినట్లుగా చూపి, వారి పేరుతో జీతాలు తీసుకోవడం వంటి అనేక విషయాలు బయట పడుతున్నాయి. ఈనెల 9న 'అక్రమార్కులకు అందలం' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కాగా, అధికారులు విచారణకు ఆదేశించారు. పనిచేయకున్నా పారిశుధ్య కార్మికుల పేరుతో మస్టర్లు వేయడం, జీతాలు చెల్లించడం వంటి అంశాలు ఈ విచారణలోనే తెలుస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 480 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వీరి హాజరును హెల్త్ అసిస్టెంట్లు లేదా హెల్త్ ఇన్‌స్పెక్టర్లు రోజూ పరిశీలించాలి. 480 మందిలో 50 మందికి పైగా కార్మికులు విధులకు హాజరుకారు. అయినా వీరు విధులకు హాజరైనట్లుగా మస్టర్లు వేస్తున్నారు. ఈ మస్టర్ల నమోదుపై ఇటీవల మునిసిపల్ శాఖ అధికారులు నిఘా పెట్టారు. 17వ డివిజన్‌లో 16 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నట్లుగా ఇన్‌చార్జి హెల్త్ ఇన్‌స్పెక్టర్ మస్టర్లు వేస్తున్నాడు. మోపిదేవి మండలంలోని ఓ హాస్టల్‌లో వంట పనిచేస్తున్న మహిళ 17వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నట్లు మస్టర్ వేయడంపై అధికారులకు అనుమానం వచ్చి విచారణ చేశారు. రెండు నెలల పాటు ఆ మహిళ మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్‌లో పనిచేస్తున్నట్లుగా చూపించారు. ఈ తరహాలో ఇన్‌చార్జి హెల్త్ ఇన్‌స్పెక్టర్ మిగిలిన డివిజన్లలో మస్టర్లు నమోదు చేస్తున్నారా లేదా అనే అంశంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.

హెల్త్ ఇన్‌స్పెక్టర్ నిర్వాకమే..

మునిసిపల్ కార్పొరేషన్‌లో ఒక హెల్త్ అసిస్టెంట్ గతంలో అక్రమాలకు పాల్పడటంతో సస్పెండ్ అయ్యారు. కొద్దిరోజులకు ఆయనకు మళ్లీ అదే పోస్టు కట్టబెట్టారు. గతంలో సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగిని మళ్లీ అదే పోస్టులో నియమించడం నిబంధనలకు విరుద్ధమైనా.. దానివెనుక ఏదో మతలబు ఉందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మరొక హెల్త్ ఇన్‌స్పెక్టర్‌తో దీర్ఘకాలం సెలవు పెట్టించి, అతని స్థానంలో సస్పెన్షన్‌కు గురై మళ్లీ ఉద్యోగంలో చేరిన హెల్త్ అసిస్టెంట్‌ను ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. పారిశుధ్య కార్మికుల మస్టర్ల అక్రమాల్లో ఈ ఇన్‌చార్జి తనదైనశైలిలో వ్యవహరించాడనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఇన్‌చార్జి హెల్త్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకుంటారా లేక విషయాన్ని మరుగున పెట్టేస్తారా అనే అంశంపై ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు.

తెగని పంచాయితీ

17వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికురాలు విధులకు హాజరుకాకున్నా హాజరైనట్లుగా మస్టర్ వేసిన విషయంపై అధికారులు ఈ నెల 19న సంబంధిత డివిజన్ సెక్రటరీని, ఇన్‌చార్జి హెల్త్ ఇన్‌స్పెక్టర్‌ను పిలిచి విచారణ చేశారు. తనపై ఒత్తిడి తేవడంతోనే మిగతా 6లో..



నూతన ఆవిష్కరణలకు శ్రీకారం

- ప్రజాప్రయోజన ఆవిష్కరణలకు ఆహ్వానం
- అందుబాటులోకి ఆర్‌టీఐ హెచ్ 6
- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ప్రతిష్ఠాత్మకంగా దసరా ఉత్సవాలు

సామాన్య భక్తుడికే అగ్రతాంబూలం

- మూలానక్షత్రం, దశమి రోజున ఉచిత లడ్డూ ప్రసాదం
- దసరా ఉత్సవాలపై సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- కిందటి దసరాను మమ.. అనిపించారు : ఎమ్మెల్యే సుజన ఫైర్



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే సుజనా చౌదరి, దేవదాయ కమిషనర్ రామచంద్రమోహన్, కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు, ఈవో శీనానాయక్ తదితరులు

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు జరిగే దసరా ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వన్‌టౌన్ బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డిలో బుధవారం దసరా ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఉత్సవాల నివేదికను మంత్రి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గతం కంటే ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం మిగతా 6లో..

APSRTC పల్లె వెలుగు

టెండరు ప్రకటన

కృష్ణా జిల్లా పరిధిలోని వివిధ బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు/క్యాంటిన్, ఖాళీస్థలములలో మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము, ఆసక్తి కలిగిన సంస్థలు/వ్యాపారస్థుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.21-08-2025 నుండి తేది.03-09-2025 వరకు అన్ని ఆఫీస్ పనిదినములలో ఉ॥గం॥10.30 ని॥ల నుండి సా॥05.00 గం॥ల వరకు అమ్మబడును. 2) పూర్తిచేసిన టెండరు ఫారములు తేది.04-09-2025న ఉ॥గం॥10.30 ని॥ల నుండి మ॥ 2.00 గంటలలోగా జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, మచిలీపట్నం నందు ఏర్పాటుచేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :http://www.apsrtc.ap.gov.in(tenders) ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.O1/797(03)/2025-DPTO(KRI), తేది:19.08.2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మచిలీపట్నం నగరపాలక సంస్థ

బహిరంగ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3933/2025/G1 తేది : 19-08-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రహదారులను ప్రజల ఉపయోగార్థం రోడ్డు వెడల్పు చేయుటలో భాగముగా రోడ్డు డవలప్ మెంట్ ప్లాను RDP No. 01/2025/G1, తేది.03-07-2025 ప్రకారము స్థలము సేకరించుటకు నిశ్చయించి స్థల యజమానులు శ్రీమతి నడకుదిటి శేష మల్లేశ్వరి గారు, శ్రీమతి కొల్లు నీలిమ గారు, మరియు శ్రీ కొల్లు రవీంద్ర గారు సంప్రదించగా, సదరు స్థల యజమానులు వారి స్థలమును ప్రజాప్రయోజనాల నిమిత్తము రోడ్డు వెడల్పు కొరకు నగరపాలక సంస్థ వారికి అప్పగించుటకు గాను దానికి ప్రత్యామ్నాయముగా ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం TDR Bonds జారీ చేయు షరతులపై అంగీకరించు వారి యొక్క సమ్మతిని వ్రాత పూర్వకంగా సమర్పించియున్నారు. సదరు విషయమై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O. Ms. No.4, MA&UD (M) Dept, తేది. 09-01-2025 అనుసరించి ఈ దిగువ తెలిపిన స్థల యజమానుల నుండి పట్టణం లోని వివిధ రహదారులను ప్రజాప్రయోజనార్థం రోడ్డు విస్తరణ భాగముగా రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం స్థలములు సేకరించి స్థల యజమానులకు నష్ట పరిహారముగా పై తెలిపిన ప్రభుత్వ ఆదేశముల ప్రకారం TDR Bonds ఇచ్చు విషయంలో సదరు ప్రతిపాదనలను పరిశీలన నిమిత్తం TDR Bonds పరిశీలన కమిటీ వారికి తగు చర్యల నిమిత్తం సమర్పించడమైనది.

వ. సంఖ్య	యజమాని పేరు	సర్వే నెంబరు	రోడ్డు విస్తరణలో కోల్పోయిన స్థలము చ.మీ.లలో	రోడ్డుపేరు
1	శ్రీమతి నడకుదిటి శేష మల్లేశ్వరి గారు, శ్రీమతి కొల్లు నీలిమ గారు	11/755 to 11/759	51.69	సామాస్ ప్రక్క రోడ్డు
2)	శ్రీ కొల్లు రవీంద్ర గారు		51.56	కృష్ణాపత్రిక రోడ్డు

పై తెలిపిన విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోగా ఈ క్రింది సంతకముదారునకు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది. సదరు అభ్యంతరములు TDR పరిశీలన కమిటీ వారికి తగు చర్యల నిమిత్తం సమర్పించబడును.

కమీషనరు, మచిలీపట్నం నగరపాలక సంస్థ.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. ప్రియాంక లింగం, భర్త: బి.రాజేష్, డి.నెం: 36-14-1, గ్రౌండ్ ఫ్లోర్, వివి ప్రసాద్ కాంప్లెక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520010. ప్రస్తుత చిరునామా: ఫ్లాట్ నెం. 501, బాబా గార్డెన్స్, ఎల్.ఐ.సి కాలనీ ఏరియా, జె.పి నగర్, అమ్మ కళ్యాణమండపం దగ్గర, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520010. **2. బొబ్బా రాజేష్,** తండ్రి: కిరణ్ కుమార్, ఫ్లాట్ నెం. 501, బాబా గార్డెన్స్, ఎల్.ఐ.సి కాలనీ ప్రాంతం, జె.పి నగర్, అమ్మ కళ్యాణమండపం దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా-520010. **3. నందమూరి శ్రీ వినోద్,** తండ్రి: శ్రీ వెంకటేశ్వరరావు, డి.నెం: 1-35, నిమ్మకూరు, పామర్రు, కృష్ణాజిల్లా -521158.

సర్/మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **బొబ్బా రాజేష్** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: రుణ ఒప్పందం నెంబరు: VIJA8TF1903300004

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిర దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు **బ్రాంచి ఆఫీస్: విజయవాడ-V** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.27-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 27-01-2023** నాటికి బకాయి **రూ.1,34,89,550/-** (అక్షరాలా ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 08.06.2023** న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద అడ్వకేట్ కమీషనర్ల సహకారంతో **తేది. 03.02.2024**న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

బొబ్బా రాజేష్ గారికి చెందిన షెడ్యూల్ ఆస్తుల వివరాలు
గుడివాడ ఎస్.ఆర్.ఓ నందు సైడ్ డాక్యుమెంట్ నెం. 1801/2019

ఐటమ్ నెం.1: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపల్ ఏరియా, ఆర్.ఎస్.నెం.291, అసెస్‌మెంట్ నెం. 1038, డోర్ నెం. 1/606 సమీపంలో గల 427.38 చదరపు గజాలు లేదా 357.33 చదరపు మీటర్ల ఖాళీ స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** చలసాని వెంకటేశ్వర రావు గారి స్థలం -79.6 అడుగులు, **దక్షిణం:** కనికంటి వెంకట రంగారావు గారి స్థలం - 40.6 అడుగులు, **పడమర:** 30 అడుగుల వెడల్పుగల బజారు - 77 అడుగులు, **ఉత్తరం:** బొబ్బా కిషోర్ కుమార్ గారి స్థలం - 57.6 అడుగులు.

ఐటమ్ నెం.2: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపల్ ఏరియా, ఆర్.ఎస్.నెం.291, అసెస్‌మెంట్ నెం. 1038, డోర్ నెం. 1/606 సమీపంలో గల 100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్ల ఖాళీ స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** బొబ్బా కిషోర్ కుమార్ గారి స్థలం-35.05 అడుగులు, **దక్షిణం:** బొబ్బా బలరామకృష్ణ గారి స్థలం-23.06 అడుగులు, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల బజారు - 35.05 అడుగులు, **ఉత్తరం:** 60 అడుగుల వెడల్పు గల రోడ్డు - 23.06 అడుగులు. పైన పేర్కొన్న రెండు ఐటమ్‌ల మొత్తం విస్తీర్ణం 527.38 చదరపు గజాలు లేదా 440.94 చదరపు మీటర్ల ఖాళీ నివాస స్థలం.

తేది: 19-08-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : చల్లపల్లి

అనుబంధం - IV-A (రూల్ 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.29-09-2025న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	ఆస్తి వివరాలు (శ్రీ సూర్య చంద్రరావు ఈగలపాటి గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. సూర్య చంద్రరావు ఈగలపాటి, తండ్రి : సర్వారాయుడు, ఫ్లాట్ నెం.306, బాలాజీ ఎన్‌క్లేవ్, HAL కాలనీ, గాజులరామారం, కుత్బుల్లాపూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 500055. 2.ఈగలపాటి జ్యోతి, భర్త : సూర్య చంద్రరావు, ఫ్లాట్ నెం.306, బాలాజీ ఎన్‌క్లేవ్, HAL కాలనీ, గాజులరామారం, కుత్బుల్లాపూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ - 500055. 3. పల్లపల్లి సునీల్, తండ్రి : శ్రీరామమూర్తి, పెదపూడి, కృష్ణాజిల్లా - 521136. 4. ఈగలపాటి శ్రీనివాస్, తండ్రి : సర్వారాయుడు, డి.నెం. 49-302/1/ఎ, ఫ్లాట్ నెం.159, పద్మానగర్ ఫేజ్-1, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, చింతల్, తిరుమలగిరి, HMT టౌన్‌షిప్, హైదరాబాద్, తెలంగాణ - 500054.	చెల్లించాల్సిన మొత్తం రూ.59,28,313/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) (27.01.2023 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. CHLPITF1804280001 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు డిమాండ్ నోటీసు తేది : 27-01-2023	12-04-2024 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది : 28.03.2025	కృష్ణాజిల్లా, అవనిగడ్డ సబ్ రిజిస్ట్రీ, నాగాయలంక గ్రామం, గ్రామ పంచాయితీ ఏరియా & మండలం వద్ద సమీప డోర్ నెం.12/28ఎ, ఆర్.ఎస్.నెం.126/1 లోని ఎ.0.06 సెంట్లు లేదా 291 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఈగలపాటి సూర్యచంద్రరావు గారి ఆస్తి - 65 లింకులు, దక్షిణం : పంచాయితీ రోడ్డు - 92 లింకులు, పడమర : భీమా బాబురావు గారి ఆస్తి - 65 లింకులు, ఉత్తరం : ఈగలపాటి సూర్యచంద్రరావు గారి ఆస్తి - 100 లింకులు. రిజర్వు ధర మొత్తం : రూ.22,26,000/- ఇఎండి మొత్తం : రూ.2,22,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 26-09-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, ముంబయి (MH). ఖాతా నెం: 230010200005265, IFSC కోడ్ : UTIB0000230	29 సెప్టెంబరు, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	డి. శ్రీనివాసరావు, 9959516668. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 23-09-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.29-09-2025లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం.: 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ డి. శ్రీనివాసరావు, మొబైల్ నెం.9959516668 నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : మచిలీపట్నం, తేది : 20-08-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : ఉయ్యూరు

అనుబంధం - IV-A (రూల్ 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.29-09-2025న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	ఆస్తి వివరాలు (శివ నాగ భూషణం మాగులూరి గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. శివ నాగ భూషణం మాగులూరి, తండ్రి : అంకారావు, డి.నెం. 3-264, శివాలయం వీధి, ఉయ్యూరు గ్రామం & మండలం, కృష్ణాజిల్లా - 521165. 2. గంటా సురేష్, తండ్రి : పుల్‌దేశ రావు, డి.నెం. 4-189, కాపుల రామాలయం వీధి, ఉయ్యూరు గ్రామం, కృష్ణాజిల్లా - 521165	చెల్లించాల్సిన మొత్తం రూ.2,01,59,987/- (అక్షరాల రెండు కోట్ల ఒక లక్ష యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) (27.01.2023 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. NRTFVUY10E00046 & VUYY4TF12280005 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు డిమాండ్ నోటీసు తేది : 27-01-2023	13-06-2024 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది : 18.06.2025	కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఉయ్యూరు సబ్ డిస్ట్రిక్ట్, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు గ్రామ పంచాయితీ, ఉయ్యూరు ఆర్.ఎస్.నెం.1055/2 మరియు గ్రామ ఖాతాలో, 149.8.7 1/2 చ॥గ॥లు లేదా 125.47 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు నిర్మించిన డి.నెం.3-267ఎ తో గల రెండంతస్తుల భవనం ఆస్తి అన్నీ ఫిక్చర్స్ మరియు సదుపాయాలతో కలదు. హద్దులు : తూర్పు : మాగులూరి శివ నాగ భూషణం గారి ఇంటి స్థలం - 52.9 అ॥లు, పడమర: వెంకట సుబ్బారావు మరియు ఇతరులు దారి కొరకు వదిలిన సగం గజం వెడల్పు గల స్థలం - 54 అ॥లు, ఉత్తరం : మాగులూరి అంకారావు గారి స్థలం - 27 అ॥లు, దక్షిణం : రాజా వీధి (వీధి) - 23.6 అ॥లు., రిజర్వు ధర మొత్తం : రూ.40,05,818/- ఇఎండి మొత్తం : రూ.4,00,582/- బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 26-09-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, ముంబయి (MH). ఖాతా నెం: 230010200005265, IFSC కోడ్ : UTIB0000230	29 సెప్టెంబరు, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	డి. శ్రీనివాసరావు, 9959516668. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 22-09-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.29-09-2025లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం.: 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ డి. శ్రీనివాసరావు, మొబైల్ నెం.9959516668 నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : మచిలీపట్నం, తేది : 20-08-2025 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



అయోధ్య-కాశీ యాత్ర

- ఐఆర్‌సీటీసీ ప్యాకేజీ విడుదల
- సెప్టెంబరు 9న భారత్ గౌరవ్ రైలు ప్రారంభం

రైల్వేస్టేషన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ఐఆర్‌సీటీసీ అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర ప్యాకేజీని బుధవారం ప్రకటించింది. భైద్యనాథ్ ధామ్‌తో కూడిన ఈ యాత్రకు సంబంధించి సెప్టెంబరు 9న సికింద్రాబాద్ స్టేషన్ నుంచి భారత్ గౌరవ్ టూరిస్టు ట్రైన్ ప్రారంభమవుతుంది. జగన్నాథ టెంపుల్, కోణార్క్‌లోని సూర్యదేవాలయం, బాబా భైద్యనాథ్ టెంపుల్, కాశీ విశ్వనాథ్ టెంపుల్‌తో పాటు కారిడార్ కాశీవిశాలాక్షి, అన్నపూర్ణదేవి టెంపుల్, సాయంత్రం గంగా హారతి దర్శనం, రామజన్మభూమి, హనుమాన్ గర్హి, త్రివేణి సంగమం వంటి ప్రదేశాలను చూపిస్తారు. ఈ రైలు కాజీపేట జంక్షన్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం గుండా వెళుతుంది. తొమ్మిది రాత్రులు, పది పగళ్లు నడిచే ఈ యాత్రలో వసతి సౌకర్యం, కేటరింగ్ సౌకర్యాలు ఉదయం టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్, సెక్యూరిటీ సౌకర్యం, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వంటివి అన్నీ ప్రతి కోచ్‌కు అనుసంధానమై ఉంటాయి. దీంతో పాటు ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది. ఐఆర్‌సీటీసీ స్టాఫ్ ప్రయాణం మొత్తంలో సహాయపడేందుకు ప్రతికోచ్‌లోనూ ఉంటారు. సెప్టెంబరు 9 నుంచి 18వరకు ప్రయాణం ఉంటుంది. ఎకానమీ స్లీపర్ క్లాస్‌లో డబుల్, ట్రిపుల్ షేర్ రూ.17,000లు, ఐదు నుంచి 11 సంవత్సరాల పిల్లలు రూ.15,800లు చెల్లించాల్సి ఉంటుంది. రాత్రి వేళ నాన్ ఏసీ రూమ్‌లో బస చేయాల్సి ఉంటుంది. ట్రాన్స్‌పోర్టేషన్ కూడా నాన్ ఏసీ వాహనాల్లోనే ఉంటుంది. స్టాండర్డ్ క్లాస్‌లో త్రీ ఏసీకి రూ.26,700లు చెల్లించాల్సి ఉంటుంది. ఐదు నుంచి 11 సంవత్సరాల పిల్లలకు రూ.25,400లు చెల్లించాల్సి ఉంటుంది. ఏసీ రూమ్‌లో బస ఉంటుంది. ట్రాన్స్‌పోర్టు ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. కంఫర్ట్ 2ఏసీలో రూ.35వేలు చెల్లించవలసి ఉంటుంది. ఐదు నుంచి 11 సంవత్సరాల పిల్లలకు రూ.33,300లు చెల్లించాల్సి ఉంటుంది. ఏసీ రూమ్‌లో రాత్రి బస ఉంటుంది. ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. బుకింగ్‌కు 9701360701, 9281030712, 9281030750, 9281495845 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని, ఐఆర్‌సీటీసీ టూరిజం.కామ్ వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చని చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎ.శ్రీధర్ తెలిపారు.

23న గ్రామాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

- జిల్లా పంచాయతీ అధికారిణి అరుణ



పామర్రు, అగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఈనెల 23న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిణి జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు థీమ్ కింద ఈనెల 23న సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వర్షకాలంలో అంటువ్యాధుల వ్యాప్తి నిరోధక చర్యలు చేపట్టాలన్నారు. పర్యవేక్షణ, నివేదికను పీఆర్ వన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నిరంతర తనిఖీలు నిర్వహించాలని, పెండింగ్ సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి కె.సంపత్‌కుమారి, ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉద్యోగులతో జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు

ఆరుగురికి ఏవోలుగా పదోన్నతులు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ఎట్టకేలకు జిల్లాపరిషత్ పరిధిలో పనిచేస్తున్న ఆరుగురు సీనియర్ అసిస్టెంట్లకు ఏవోలుగా పదోన్నతులు కల్పిస్తూ బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో ఆనంద్ ఉత్తర్వులు జారీచేశారు. మొవ్వ సబ్‌డివిజన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పిన్నింటి రవిని మచిలీపట్నం డ్వామా పీడీ కార్యాలయంలో ఏవోగా, తాడేపల్లిలో గ్రామ సచివాలయాల విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్యామ్‌ప్రసాద్‌ను కృత్తివెన్ను ఎండీవో కార్యాలయంలో ఏవోగా, తాడేపల్లి హెడ్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సృజనను అదే కార్యాలయంలో ఏఓగా, నందిగామలో పనిచేస్తున్న ముదిగొండ తేజస్విని జిల్లా పరిషత్ ఏవోగా, జిల్లా పరిషత్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సీబీఎస్ఎన్ శాస్త్రి రెడ్డిగూడెం ఏఓగా, మచిలీపట్నం సబ్ డివిజన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రామకృష్ణను తిరువూరు ఎండీవో కార్యాలయ ఏవోగా పదోన్నతులు కల్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

పీ-4 పథకంలో మార్గదర్శిలను చేర్చండి

- కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పీ-4 పథకం విజయవంతమయ్యేందుకు మార్గదర్శిలను గుర్తించాలని కృష్ణా కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబరులో జేసీ గీతాంజలిశర్మతో కలిసి పీ-4 పథకం పురోగతిపై అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో 53,759 బంగారు కుటుంబాలను గుర్తించి, 4,272మంది మార్గదర్శిలకు అనుసధానం చేశామన్నారు. జిల్లాలో ఉన్నత వర్గాలు, విదేశాల్లో స్థిరపడిన వారిని గుర్తించి, ఈ కార్యక్రమంపై అవగాహనకల్పించి పేద కుటుంబాలను ఆదుకునే విధంగా అధికారులు ఒప్పించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జడ్పీసీఈవో కన్నమనాయడు, డ్వామా పీడీ శివప్రసాద్, మార్క్‌ఫెడ్ మేనేజర్ మురళీకిషోర్, సాంఘిక సంక్షేమశాఖ జేడీ షాహిద్‌బాబు, సీపీవో భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులు పనిచేయడం లేదు

- డీఈవోకు పాఠశాలల సంఘ నేతల వినతి

మచిలీపట్నం టౌన్ : ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు రెగ్యులర్‌గా పనిచేయడం లేదని, మధ్యలో మానివేస్తున్నారని, ఆ సమయంలో వేరే టీచర్లను నియమిస్తున్నామని, దీనివల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని డీఈవో పీవీజే రామారావుకు ప్రైవేట్ పాఠశాలల సంఘనాయకులు కొమరగిరి చంద్రశేఖరరావు, ఏ.వి.జి.ఆర్.ప్రసాద్, సిహెచ్.ఎస్.ఎన్. రాజు, ఏవిజిఎస్ గౌరీప్రసాద్, అజ్మతుల్లాఖాన్‌లు తెలిపారు. బుధవారం డీఈవోను కలసి ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల వివరాలను సమర్పించారు.



నూతన ఆవిష్కరణలకు శ్రీకారం

- ప్రజాప్రయోజన ఆవిష్కరణలకు ఆహ్వానం
- అందుబాటులోకి ఆర్‌టీఐహెచ్
- ప్రభుత్వ భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- వ్యాపారస్తులుగా ఎదగాలనుకునే వారిని అక్కున చేర్చుకునే వినూత్న ప్రాజెక్ట్
- యువతలో వ్యాపార మెలకువలను వెలికి తీయడమే లక్ష్యం



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, అధికారులు

(విజయవాడ సిటీ, ఆంధ్రజ్యోతి)

ఆహార ఉత్పత్తుల నుంచి ఆకాశంలో ఎగిరే విమానం వరకు.. కాలుకు తొడిగే చెప్పుల నుంచి తలకు వాడే షాంపూ వరకు.. ఇత్తడి పాత్ర నుంచి పుత్తడి ఆభరణం వరకు.. పేపర్ నుంచి ల్యాప్‌ట్యాప్ వరకు.. ఆహారం నుంచి ఔషధం వరకు.. సైకిల్ నుంచి డ్రోన్ల వరకు.. ఇలా పర్యావరణ హిత, ప్రజాప్రయోజన సరికొత్త వస్తువులను తయారు చేసే ఇన్నోవేటర్స్‌కు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్(ఆర్‌టీఐహెచ్) స్వాగతం పలుకుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, కార్పొరేట్ కంపెనీలు, ఉన్నత విద్యాసంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటైన ఆర్‌టీఐహెచ్ విజయవాడ శివారు ఎనికేపాడులో అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆవిష్కరణల సృష్టికర్తలను వెన్నంటి నడిపించే ప్రాజెక్ట్ ఇది. ప్రతి కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో స్టార్టప్‌లను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

యువతలో ఇన్నోవేటివ్ సత్తా వెలికితీసే లక్ష్యం

ప్రతీఒక్కరికి ఏదో ఒక వ్యాపారంలో ఆలోచించే శక్తి ఉంటుంది. ఒక్కో అంశంలో ఒక్కో వ్యక్తికి అపారమైన జ్ఞానం ఉంటుంది. ఆర్థిక వనరులు సమకూర్చుకోలేక, సమాజం నుంచి సరైన ప్రోత్సాహం అందక, నష్టపోతామనే భయంతో ఎంతోమంది వారిలోని ఆలోచనను అణచివేసుకుని ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడిపోతుంటారు. సరికొత్త ఆవిష్కరణలు చేయగలిగిన మరి కొందరి శక్తియుక్తులను విదేశాలు వినియోగించుకుంటున్నాయి. ఈ సమస్యలకు చెక్ పెట్టి స్థానికుల ఇన్నోవేటివ్‌ను ఇక్కడి ప్రజలకు ఉపయోగించేందుకు ఆర్‌టీఐహెచ్ ఏర్పాటు జరిగింది. దీని ప్రధాన కార్యాలయం(హబ్) అమరావతిలో ఉండగా ఎనికేపాడులో జాతీయ రహదారికి ఆనుకుని స్పోక్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. సువిశాలమైన సెంటర్‌లో సీఈవో, ఇంక్యుబేషన్ హెడ్, పార్టనర్‌షిప్ హెడ్, ఫైనాన్స్ హెడ్ ఉంటారు. ఒక్కొక్కరి వద్ద రెండు నుంచి ఏడుగురు చొప్పున వార్డు, గ్రామ సచివాయల సిబ్బందిని డిప్యుటేషన్‌పై ప్రభుత్వం నియమించింది. వీరంతా కాలేజీలు, స్కూళ్లు, స్వయం సహాయక సంఘాలు, ఎంఎస్ఎంఈలను సంప్రదించి వారిలోని వ్యాపార ఆలోచనలను సేకరిస్తారు. అదేవిధంగా అన్ని ప్రాంతాల్లోనూ అవగాహన సదస్సులు నిర్వహించడం, ఇంటింటికీ తిరిగి ఔత్సాహికులను గుర్తిస్తారు. చిన్నదైనా, పెద్దదైనా వారిలో ఏదైనా సరికొత్త వ్యాపార ఆలోచన ఉంటే వారిని సెంటర్‌కు తీసుకొస్తారు. ఆ దిశగా ఆచరణలో పెట్టి ప్రొడక్ట్ తయారయ్యేందుకు సహకారం అందిస్తారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువతను చేర్చాలనేది ఆర్‌టీఐహెచ్ లక్ష్యం. దీనితో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సీఎస్ఆర్)ను పెంచేందుకు ఈ సెంటర్ కృషి చేస్తుంది.

వర్చువల్‌గా సెంటర్ ప్రారంభం

ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్ సెంటర్‌ను సీఎం చంద్రబాబు అమరావతి నుంచి వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఇలక్కియా సెంటర్‌లోని ఇంక్యుబేషన్ హాల్, కమ్యూనిటీ హాల్, స్టాఫ్‌రూం, చర్చావేదికలను పారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన 22 స్టార్టప్ స్టాళ్లను వారు పరిశీలించారు. ఈ కేంద్రం అందిస్తున్న సేవలను ఔత్సాహిక ఇన్నోవేటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, వీఐటీ వర్సిటీ డైరక్టర్ జి.సోమశేఖర్, ఎస్ఆర్ఎం వర్సిటీ సీఈవో కె.రవిశేఖర్, మోహన్ స్పిన్‌టెక్స్ సీఎఫ్‌వో లలితప్రసాద్, మెఘా ఇంజనీరింగ్ ప్రతినిధి వంశీఆదిత్య పాల్గొన్నారు.



పెద్ద కంపెనీల భాగస్వామ్యం..

స్టార్టప్ ఎకో సిస్టమ్ వాతావరణాన్ని పెంచేందుకు పెద్దపెద్ద కంపెనీలు, యూనివర్సిటీల భాగస్వామ్యంతో ప్రభుత్వం ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నాలెడ్జ్ పార్టనర్లుగా ఎస్ఆర్ఎం, వీఐటీ యూనివర్సిటీలు, కార్పొరేట్ పార్టనర్లుగా రతన్‌టాటా గ్రూప్స్, మోహన్ స్పిన్‌టెక్స్, ఎన్ఎస్ఎల్ గ్రూప్స్, మెగా ఇంజనీరింగ్ కంపెనీలు పనిచేస్తాయి. ఇన్నోవేటర్లకు ఆలోచన, ఆర్థికపరంగా ఈ కంపెనీలు సాయం అందిస్తాయి. ఇన్నోవేషన్ గురించి సుదీర్ఘంగా చర్చించేందుకు, ఇన్నోవేషన్‌కు మరింత పదును పెట్టేందుకు స్పోక్ సెంటర్‌లో సువిశాలమైన గదులను ఆర్‌టీఐహెచ్ ఏర్పాటు చేసింది. వ్యవసాయం, వాహనాలు, ఏఐ, ఎడిటింగ్, వీఎఫ్ఎక్స్, సబ్బులు, షాంపులు, బ్యాగ్స్ బట్టలు, ఆభరణాలు, ఫుడ్ మేకింగ్.. ఇలా ఏ రంగంలోనైనా సరికొత్త ఆలోచనలు ఉంటే.. వాటి ఆవిష్కరణలకు కంపెనీలు సాయం అందిస్తాయి.



మూడు జిల్లాలకు సంబంధించి..

ఎనికేపాడు స్పోక్ సెంటర్ పరిధి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల వరకు ఉంటుంది. ఆయా ప్రాంతాల్లో ఇన్నోవేటర్‌లను గుర్తించి, స్టార్టప్‌లను ఏర్పాటు చేసుకునేందుకు ఈ కేంద్రాన్ని కేటాయించారు. 2029 నాటికి నాలుగు వేల మంది స్టార్టప్‌లను గుర్తించి, వారితో ప్రొడక్ట్ తయారు చేయించి, తద్వారా ఆయా కంపెనీల్లో 20 వేల మందికి ఉపాధి కల్పించాలని ఈ స్పోక్ సెంటర్ లక్ష్యం.

ప్రతిష్ఠాత్మకంగా దసరా ఉత్సవాలు

(5వ పేజీ తరువాయి)

చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మూలానక్షత్రం, విజయదశమి రోజు ప్రతి భక్తుడికీ లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందిస్తామన్నారు. ఉత్సవాలను జయప్రదం చేయటానికి అన్ని శాఖల్లోని సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అన్నప్రసాదం, తాగునీరు అందుబాటులో ఉండాలని, సామాన్య భక్తుడికే అగ్ర ప్రాధాన్యమని తెలిపారు. ఇంద్రకీలాద్రితో పాటు ప్రకాశం బ్యారేజీ విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దూరాభారం కారణంగా ఇబ్రహీంపట్నం దగ్గర పవిత్ర సంగమం కంటే దుర్గాఘాట్‌లో నిర్వహించే పంచహారతులకే ప్రాధాన్యత ఇచ్చామని, భక్తుల నుంచి కూడా స్పందన వస్తోందని మంత్రి తెలిపారు. గత దసరాలో భక్తులు వేచి ఉండే ప్రాంతం, క్యూలైన్ల విషయంలో కొంత ఇబ్బంది కలిగిందని, ఈసారి వాటిని సరిదిద్ది మరిన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. విద్యాధరపురంలో టీటీడీ స్థలాన్ని దసరా ఉత్సవాలకు వినియోగించుకునేందుకు అనుమతి కోరతామన్నారు. దుర్గమ్మ ప్రధాన ఆలయానికి పూర్తి బంగారు తాపడం కోసం టీటీడీని సంప్రదించామని, వారికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారన్నారు.

ఎమ్మెల్యే సుజనా అసంతృప్తి

ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించి పది నెలలుగా చేయాల్సిన పనులేమీ చేయలేదన్నారు. బడ్జెట్ తయారీలో క్లారిటీ కూడా లేదన్నారు. కిందటి ఏడాది ఉత్సవాలను మమ అనిపించారని, సంతృప్తికరం కాదన్నారు. పనులకు టెండర్లు పిలిచేటప్పుడు పారదర్శకత ఉండాలన్నారు. న్యాయపరంగా టెండర్లు పిలిచి ఉంటే పనులు చక్కగా జరిగేవని, టెండర్లు పిలిచేటప్పుడు లోపం కనిపించిందన్నారు. చెత్త తరలింపు విషయంలో అశ్రద్ధ చూపించారని, ఎక్కడ చెప్పులు అక్కడే ఉన్నాయన్నారు. ఆలయ సిబ్బంది, వలంటీర్లు, ఇతర సేవకులకు ఆర్ఎఫ్ఐడీ గుర్తింపు ఇవ్వాలని సూచించారు. లేకపోతే ఇష్టానుసారంగా ఎవరు వస్తుంటారో, ఎవరు పోతుంటారో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. రాష్ట్రంలోని ఇతర ఆలయాల్లో అమలు చేస్తున్న విధానాలు దుర్గగుడిలో ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. ఇది సిస్టమ్ ఫెయిల్యూర్‌గా తాను అభిప్రాయపడుతున్నానన్నారు. శాశ్వత చర్యల విషయంలో కొంత లోపం ఉందని సుజనా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, కలెక్టర్ లక్ష్మీశ, ఈవో శీనానాయక్, పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

కన్న కొడుకే కాలయముడై..

- మద్యం తాగద్దు అన్నందుకు ఆగ్రహం
- రోకలి బండతో తల్లిపై దాడి..
- అక్కడికక్కడే కుప్పకూలి మృతి
- బాడవ గ్రామంలో ఘటన

మైలవరంరూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కన్నకొడుకే కాలయముడయ్యాడు. మద్యానికి బానిసై ఆరోగ్యం పాడుచేసుకోవద్దన్నందుకు కోపంతో రగిలిపోయి తల్లిపైనే దాడికి తెగబడ్డాడు. చేతిలో డబ్బులు తీసుకుందని కోపోద్రిక్తుడై రోకలి బండతో తలపై మోదీ హతమార్చాడు. ఈ దారుణ ఘటన మైలవరం మండలం బాడవలో బుధవారం చోటు చేసుకుంది. మైలవరం ఎస్ఐ కె.సుధాకర్ కథనం ప్రకారం.. మండలంలోని పుల్లూరు శివారు బాడవ గ్రామంలో గర్నేపూడి మహాలక్ష్మి (55), సత్యనారాయణలకు రవి ఒక్కడే సంతానం. గత కొన్నేళ్లుగా రవి మద్యానికి బానిస కావడంతో కిడ్నీ, లివర్ సంబంధిత అనారోగ్యసమస్యలతో బాధపడుతూ మందులు వాడుతున్నాడు. రెండునెలల నుంచి మద్యం మానేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. బుధవారం ఉదయం రవి తల్లి మహాలక్ష్మి, భార్య ఇద్దరు పొలం పనులకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి రవి మద్యం సేవించి ఉన్నాడు. మద్యం తాగవద్దని తల్లి మందలించడంతోపాటు అతడి చేతిలో ఉన్న డబ్బులు లాక్కుంది. దీంతో ఆగ్రహంతో రవి ఇంటి ముందున్న రోకలి బండతో ఆమె తలపై మోదాడు. రక్తపు మడుగులో కుప్పకూలిపోవడంతో కోడలు చుట్టుపక్కల వారిని పిలిచి అత్తను మైలవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఆటోలో తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు చెప్పారు. విషయం తెలుసుకున్న మైలవరం సీఐ డి.చంద్రశేఖర్, ఎస్ఐ కె.సుధాకర్‌లు మృతురాలి భర్త సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల వాదన మరోలా ఉంది. మహాలక్ష్మి మరుగుదొడ్డిలో జారిపడి చనిపోయిందని, మీరు ఎందుకు వచ్చారని పోలీసులను ప్రశ్నించడం గమనార్హం.

మస్తర్ల మస్కా

(5వ పేజీ తరువాయి)

మహిళా కార్మికురాలు విధులకు హాజరైనట్టుగా నమోదు చేసి ఆన్‌లైన్‌లో పంపానని సంబంధిత సెక్రటరీ అధికారులతో చెప్పినట్లు సమాచారం. ఇన్‌చార్జి హెల్త్ ఇన్‌స్పెక్టర్ పొంతన లేని సమాధానం చెప్పాడని తెలిసింది. మంగళవారం రాత్రి 11 గంటల వరకు ఈ అంశంపై అధికారులు మధ్య పంచాయితీ జరిగింది.

విచారణ చేస్తున్నాం..

- ఏవీ గోపాలరావు, అసిస్టెంట్ కమిషనర్, మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్

మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికుల హాజరుపై విచారణ చేశాం. ఒక కార్మికురాలు అసలు విధులకు రాకున్నా.. వచ్చినట్టుగా మస్టర్ వేస్తున్న విషయం మా పరిశీలనలో వెల్లడైంది. ఈ విషయంపై విచారణ చేస్తున్నాం. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

స్మార్ట్‌గా రేషన్

(5వ పేజీ తరువాయి)

పనిచేయకపోవడం, నెట్‌వర్క్ సమస్యతో ఇబ్బంది పడుతున్న రేషన్ డీలర్లకు ఈ కొత్త యంత్రాలు ఊరట కలిగిస్తున్నాయి. దీనివల్ల నెట్‌వర్క్ సమస్య కూడా ఉండదు. ఇందులోని ఇన్‌బిల్ట్ సిమ్ ద్వారా నెట్ రాకపోయినా డీలర్ దగ్గర ఉన్న ఇంట్లోని వైఫైకు అనుసంధానం చేయొచ్చు. బ్లూటూత్ ద్వారా కూడా అనుసంధానం కావచ్చు. లేదంటే డీలర్ మొబైల్ ఇంటర్నెట్‌ను హాట్‌స్పాట్ ఆప్షన్ ద్వారా కూడా స్మార్ట్ ఈ-పోస్‌ను పనిచేయించవచ్చు. ఈ మిషన్‌కు స్మార్ట్ టచ్ స్క్రీన్ ఉంటుంది. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేస్తుంది. టచ్ చేస్తే చాలు క్షణాల్లో లావాదేవీలు పూర్తవుతాయి. త్వరలో ఇచ్చే స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయటానికి వీలుగా ఇందులో వ్యవస్థ ఉంది. స్మార్ట్ రేషన్ కార్డును ఈ మిషన్‌పై పెట్టినా వైఫై ద్వారా ఆటోమేటిక్‌గా కనెక్ట్ అవుతుంది. బయోమెట్రిక్ ఇవ్వటానికి వీలుగా ఆప్షన్ ఇచ్చారు. దిగువన ఇన్‌బిల్ట్ కెమెరా ఉంది. వేలిముద్ర పడకపోతే ఈ కెమెరా ద్వారా ఐరిస్ తీసుకుంటారు. జీపీఆర్ఎస్ వ్యవస్థ ద్వారా డేటా రికార్డ్ చేస్తుంటుంది. ఈ స్మార్ట్ మెషీన్లను ఉపయోగించటం ద్వారా డిపోల వద్ద రద్దీకి ఆస్కారం ఉండదు.

2015లోనే..

2015లోనే ఈ-పోస్ విధానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా నాటి కృష్ణాజిల్లా కలెక్టర్ అహ్మద్‌బాబు ఈ విధానాన్ని పరిచయం చేశారు. ఏప్రిల్‌లో ప్రవేశపెట్టారు. అదే ఏడాది నవంబరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశారు. అప్పట్లో ఈ విధానం ఓ విప్లవాత్మకం. ఆ తర్వాత వీటిని ఉపయోగించింది లేదు. రేషన్ డీలర్ల విజ్ఞప్తి మేరకు కూటమి ప్రభుత్వంలో దీనిని మళ్లీ మన ముందుకు తీసుకొచ్చారు.

సాంకేతికతతో నేర పరిశోధన

- జిల్లా ఎస్పీ గంగాధరరావు



నేర సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గంగాధరరావు, ఇతర అధికారులు

మచిలీపట్నం క్రైమ్, అగస్టు 20(ఆంధ్రజ్యోతి) : డ్రోన్లు, సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జిల్లా వ్యాప్త పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోవు వినాయకచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ, ఊరేగింపు, నిమజ్జన సమయాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాల వినియోగం మరింత పెంచుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, ఆకతాయిల వేధింపులకు పాల్పడిన, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్న వారిపై కన్ను వేసి ఉంచాలన్నారు. మహిళల, పిల్లల సంబంధిత నేరాల విషయంలో పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేయాలని, త్వరితగతిన విచారణ పూర్తిచేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. పాఠశాల, కళాశాలలో అవగాహన క్యాంపులను నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు అధికారి గ్రామ పరిధిలో పల్లెనిద్రలు చేస్తూ, కమ్యూనల్,పొలిటికల్ సెన్సిటివ్ గ్రామాలను సందర్శించి ఎటువంటి శాంతిభద్రతలకు విఘాతం ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి , పోలీసు వాహనాలను సక్రమంగా వినియోగిస్తున్న డ్రైవర్‌లకు రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి సత్యనారాయణ, డిఎస్‌పిలు, సి.ఐలు, పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి పండుగను నిర్వహించుకోవాలి

ఎలాంటి ప్రమదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి పండుగను నిర్వహించుకోవాలని ఎస్పీ ఆర్.గంగాధరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్.పి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసే విగ్రహాలకు, చలువ పందిళ్లకు ఊరేగింపు, ఇతర సమయాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు పబ్లిక్ ప్రదేశాల్లో విగ్రహాలను ఏర్పాటు చేస్తే సంబంధిత శాఖల అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు, మేళాలను నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొంటే చర్యలు తప్పవని ఎస్పీ గంగాధరరావు హెచ్చరించారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

ఈ నెల 22, 23 తేదీల్లో సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన కృష్ణాజిల్లా కానిస్టేబుల్ అభ్యర్థులు, 25, 26 తేదీల్లో విజయవాడ(ఎన్‌టిఆర్ జిల్లా)కు ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో వెరిఫికేషన్‌కు హాజరుకావాలని ఎస్పీ ఆర్.గంగాధరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తీర్ణులైన, ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్, గెజిటెడ్ అధికారితో సంతకం చేయించిన 3సెట్ల జిరాక్స్ కాపీలు, 3 ప్రస్తుత కలర్ ఫోటోలు, స్టేజ్-1, 2, 3 దరఖాస్తులతో పాటు ఎటెస్టేషన్ ఫారం-3ను సమర్పించాలని, మరిన్ని వివరాలకు సెల్ నెం. 93981 28969కు సంప్రదించాలని ఎస్పీ కోరారు.



ఎల్ఐసి కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్న సంఘనాయకులు కిషోర్‌కుమార్ తదితరులు

ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

మచిలీపట్నం టౌన్ : కేరళ రాష్ట్రంలో ఎల్ఐసీ ఏజెంట్లకు రూ.3వేల పింఛను ఇస్తున్న విధంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇవ్వాలని మచిలీపట్నం డివిజన్ ఎల్ఐసి ఏజెంట్ల నాయకులు వై.గాంధీ డిమాండ్ చేశారు. మచిలీపట్నం డివిజన్ కార్యాలయం వద్ద బుధవారం ఎల్ఐసీ ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, కేరళ రాష్ట్రంలో ఏల్ఐసి ఏజెంట్లకు ఇస్తున్న విధంగా రూ. 3వేల పెన్షన్ అన్ని రాష్ట్రాల్లోనూ ఇవ్వాలన్నారు. ధర్నాలో సంఘ నాయకులు రామ్మోహనరావు, కేఆర్కే గుప్తా, ఆర్.మురహరి రెడ్డి, శివరామకృష్ణ, భాస్కరరావు, పిచ్చేశ్వరరావు, సీతారామయ్య, సుబ్బారావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

ఘనంగా రణఅంకమ్మ వార్షికోత్సవం

గన్నవరం, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): దావాజిగూడెంలో నాయిబ్రాహ్మణ వీధిలో ఉన్న రణఅంకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం పునఃనిర్మాణం జరిపి 17 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. తొలుత అమ్మవారికి విశేష అలంకరణ జరిపి పాలపొంగళ్లను సమర్పించారు. భక్తులు రణఅంకమ్మతల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నేతృత్వంలో సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నసమారాధన జరిపారు.

టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి

● మున్సిపాల్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే బోడె, వైవీబీ వినతి



నారాయణకు వినతిపత్రం అందచేస్తున్న రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు, ఆగస్టు 20(ఆంధ్ర జ్యోతి): ఉయ్యూరు నగరపంచాయతీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న సుమారు 3వేల టిడ్కోఇళ్ల నిర్మాణం సత్వరమే పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణను కోరారు. సచివాలయంలో బుధవారం మంత్రిని కలసి ఉయ్యూరులో అసంపూర్తి టిడ్కోఇళ్ల నిర్మాణాన్ని తెలియజేస్తూ వినతి పత్రం అందచేసినట్టు రాజేంద్రప్రసాద్ తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సాధ్యమైనంత మేర మొదటి దఫాలో పూర్తిచేసి అప్పగిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన



దోమ కాటు- నివారణపై ఏజీఅండ్ఎస్‌జీఎస్‌కళాశాల ఎగ్జిబిషన్‌లో వివరిస్తున్న విద్యార్థులు

ఉయ్యూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): దోమకాటు వలన వచ్చే వ్యాధులు -నివారణకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాల జువాలజీ, ఆక్వాకల్చర్ విద్యార్థులు బుధవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకుని కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించి దోమకాటుకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణకు చేపట్టాల్సిన చర్యలు తెలియచేశారు. వేపనూనె దోమలను తరిమికొట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని అవ గాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, రసాయన శాస్త్ర శాఖ అధిపతి వీఎన్‌వీ కిషోర్, వి.సుభాషిణి, వృక్ష శాస్త్ర అధిపతి బ్యాలా రజని, జంతు శాస్త్ర అధిపతి కిరణ్మయి, రమణారావు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలి

గుణదల: దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకుంటేనే విషజ్వరాలు ప్రబలకుండా ఉండే అవకాశం ఉంటుందని విజయవాడ రూరల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు నిరంజన్ తెలిపారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమల వల్ల అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు రామవరప్పాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించి దోమలు వృద్ధి జరగకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



రామవరప్పాడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

స్వమిత్వతో భూయాజమాన్య సమస్యల పరిష్కారం

● ఆళ్ల గోపాలకృష్ణ



గ్రామసభలో ఆళ్ల గోపాలకృష్ణ, రంగామణి తదితరులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రీసర్వేతో అస్తవ్యస్తంగా మారిన భూయాజమాన్య హక్కులు, ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి సమస్యలకు స్వమిత్వ పథకం ద్వారా పరిష్కారం లభిస్తుందని ఎన్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ తెలిపారు. రంగన్నగూడెంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన బుధవారం స్వమిత్వ పథకంను వివరించేందుకు గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణకాంత్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములు, వ్యక్తిగత ఆస్తులపై స్పష్టత ఇస్తారని వివరించారు. ఆళ్ల మాట్లాడుతూ వ్యక్తిగత ఆస్తుల ధ్రువపత్రాలు జారీ చేయడం వల్ల రిజిస్ట్రేషన్ ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు గ్రామకంఠంలో ఉన్న ఇళ్ల యజమానులకు కూడా ధ్రువపత్రాలు(టైటిల్) వస్తాయన్నారు. ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కనకవల్లి శేషగిరిరావు, మొవ్వా వేణుగోపాల్, తుమ్మల దశరథరామయ్య, సచివాలయ సిబ్బంది మందపాటి శ్యామల, రామకృష్ణ, సర్వేయర్ తిరుపతయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

● పొణుకుమాడు పీఏసీఎస్ చైర్‌పర్సన్ రాజేష్



పొణుకుమాడు నూతన చైర్‌పర్సన్ రాజేష్‌కు నియామకపత్రం అందజేస్తున్న అధికారులు

ఉంగుటూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా, వారికి మెరుగైన సేవలందిస్తూ సొసైటీల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని పొణుకుమాడు పీఏసీఎస్ నూతన చైర్‌పర్సన్ సుంకర రాజేష్ తెలిపారు. మండలంలోని పొణుకుమాడు సొసైటీ నూతన పాలకవర్గం(త్రిసభ్యకమిటీ)ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం కూటమి నాయకులు, రైతులు, గ్రామపెద్దలు, సంఘసిబ్బంది సమక్షంలో ఘనంగా జరిగింది. తొలుత 110సంవత్సరాల చరిత్ర కలిగిన సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర రాజయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం చైర్ పర్సన్‌గా సుంకర రాజేష్, పర్సన్లుగా పడమట అర్జునరావు, కడవకొల్లు వసంతరావు బాధ్యతలు స్వీకరించారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ నాయకుడు కాసన్నేని రాజా, చేతులమీదుగా నూతన చైర్‌పర్సన్ రాజేష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా రూ.6.93లక్షల విలువగల డివిడెంట్లను 322మంది సంఘసభ్యులకు పంపిణీచేశారు. తేలప్రోలు కేడీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ ఎం.వీ.ప్రశాంత్, టీడీపీ మండల అధ్యక్షుడు కొలుసు రవీంద్రబాబు, ఏవో రమేష్, పీఏసీఎస్ మాజీచైర్‌పర్సన్ సుంకర రాజేంద్రప్రసాద్, ఆముదాలపల్లి, పొట్టిపాడు పీఏసీఎస్‌ల చైర్‌పర్సన్లు దాసరి నాగేంద్రబాబు, జోషిమధు(నాని), పాల్గొన్నారు.

కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వరద ఉధృతి



కాసరనేని వారి పాలెంలో నీట మునిగిన శివాలయం

కంకిపాడు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ఎగువ నుంచి వస్తున్న వరద నీరును దిగువకు విడుదల చేయడంతో మండలంలోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతమైన మద్దూరు, కాసరనేని వారి పాలెంలో వరద ఉధృతి తీవ్ర రూపం దాల్చింది. ఈ రెండు గ్రామాల పరిధిలోని నదీ పరివాహక ప్రాంతంలోని పంట పొలాలు నీట మునిగాయి. కాసరనేనివారిపాలెంలోని శివాలయం పూర్తిగా నీటిలో మునిగింది. మరో పక్క పడవలపై చేపల వేటకు వెళ్లే పల్లెకారులు తమ పడవలను ఒడ్డుకు చేర్చారు. తహసీల్దార్ భవన్నారాయణ సిబ్బందితో బుధవారం నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. చేపల వేటకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని పల్లె కారులకు సూచించారు.

రాష్ట్ర సచివాలయానికి బస్సు సౌకర్యంపై హర్షం



హనుమాన్‌జంక్షన్ నుంచి రాష్ట్ర సెక్రటేరియట్‌కు ఏర్పాటు చేసిన బస్సు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బాపులపాడు మండలంతో పాటు పక్కనే ఉన్న పెదపాడు, నూజివీడు మండలాలకు చెందిన ప్రజలు అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి వెళ్లేందుకు బస్సు(మెట్రో ఎక్స్‌ప్రెస్) సౌకర్యం కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హనుమాన్‌జంక్షన్ బస్టాండ్‌లో బుధవారం ఉదయం అమరావతికి ఈ బస్సు బయలు దేరింది. రాష్ట్ర సచివాలయానికి వెళ్లే బస్సు హనుమాన్‌జంక్షన్ బస్టాండ్‌లో ఉదయం 8గంటలకు బయలుదేరుతుంది. సాయంత్రం 5గంటలకు అమరావతిలో బయలుదేరుతుంది. రాష్ట్ర సచివాలయానికి బస్సు సౌకర్యం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు, టీడీపీ నాయకులకు, ఆంధ్రజ్యోతికి ప్రజలు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వృత్తిలో అంకితభావంతో రాణిస్తేనే అవార్డులు

● లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు



విక్టర్ బాబును సత్కరిస్తున్న పిల్లి మాణిక్యాలరావు

గన్నవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వృత్తిలో అంకితభావంతో రాణించినప్పుడే అవార్డులు లభిస్తాయని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు ఇటీవల ఉత్తమ అధికారి అవార్డు అందుకోగా బుధవారం ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మాణిక్యాలరావు మాట్లాడుతూ వరుసగా మూడేళ్లు బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకోవటం అభినందనీయమన్నారు. సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడుఏసుబాబు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని కంకిపాడు, పెనమలూరు మండలాలు, తాడిగడప మునిసిపాలిటీకి చెందిన 38మందికి రూ.27.4లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, మునునూరు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పెనమలూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ యనమలకుదురు గ్రామానికి చెందిన కట్టడి మల్లీశ్వరి(38) బుధవారం మృతి చెందింది. పెనమలూరు పోలీసుల వివరాల మేరకు మల్లీశ్వరి(38) భర్త రాఘవులు ఆటో డ్రైవరుగా పనిచేస్తున్నాడు. వారం క్రితం ఇంటి అద్దె చెల్లించే విషయంలో భార్యతో గొడవ పడ్డాడు. దీంతో మనస్తాపానికి గురైన మల్లీశ్వరి ఎలకల మందు తాగింది. చుట్టుపక్కల వారు చూసి ఆమెను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన

కానూరు : కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు సైబర్ భద్రత, సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్ఎస్ వర్సిటీ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గన్నవరం పోలీస్ స్టేషన్ ప్రతినిధులు ఉదయ్ కిరణ్, బేబీ, సామ్రాజ్యం, పూజితలు పాల్గొని పోక్సో చట్టం, సోషల్ మీడియా, బెట్టింగ్ యాప్‌ల వల్ల కలిగే ప్రమాదాలు, మాదకద్రవ్యాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

భయపెడుతున్న.. రైలింగ్ దిమ్మలు

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక నూజివీడు రైల్వే ఫ్లైఓవర్ వంతెన రైలింగ్ దిమ్మలు వంతెన కింద సర్వీసు రోడ్డులో వెళ్లే ప్రయాణికుల పాలిట ప్రాణ సంకటంగా మారాయి. గత కొద్ది నెలల కిందట గుర్తు తెలియని వాహనం రైలింగ్‌ను ఢీ కొనడంతో కొంత భాగం అక్కడే విరిగి పక్కకు ఒరిగి కింద పడే పరిస్థితి కనిపిస్తోంది. విరిగిన దిమ్మలు ఎక్కడ మీద పడతాయో అన్న భయంతో రైల్వే స్టేషన్ సర్వీసు మార్గంలో ప్రయాణించే వారు ఆందోళన చెందుతున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో లారీ ఢీకొన్న ప్రమాదం కారణంగా రెండు చోట్ల శిథిలమైన రైలింగ్‌ను కూటమి ప్రభుత్వం వచ్చాక అధికారులు మరమ్మతు చేయించి రంగులు వేయించారు. రైలింగ్ విరిగి ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నూజివీడు రైల్వేస్టేషన్ సర్వీసు రోడ్డులో ప్రమాదకరంగా ఫ్లైఓవర్ రైలింగ్ దిమ్మలు

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేయాలని బాపులపాడు ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుమల త్రినాథరావు సచివాలయ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన బాపులపాడు-3, కోడూరుపాడు సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. హాజరు రిజిష్టరు, ఇతర రికార్డులను పరిశీలించారు.

పెన్షన్ రీ అప్పీల్‌కు 65 దరఖాస్తులు

సదరం రీవెరిఫికేషన్‌లో పెన్షన్ రద్దు అయిన దివ్యాంగులు తిరిగి పెన్షన్ కోరుతు బుధవారం 65 మంది నుంచి దరఖాస్తులు అందినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో త్రినాథరావు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తిరిగి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.

నానో యూరియాను పిచికారి చేసుకోవాలి

గన్నవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): యూరియా కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా రైతులు నానో యూరియాను పిచికారి చేసుకోవాలని ఏడీఏ ఎం.సునీల్ రైతులకు సూచించారు. మండలంలోని ముస్తాబాదలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు కె.జ్యోతి రమణి, కె.శ్రీనివాసరావు, బి.పద్మజ, పాల్గొన్నారు.

ఏఐపై ముగిసిన వర్క్‌షాప్

ఉంగుటూరు : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమమేధ)లో నైపుణ్యాలు మెరుగుపరచుకున్న విద్యార్థులకు అపూర్వమైన అవకాశాలు వున్నాయని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో బ్రెయిన్ వో విజన్ సంస్థ సహకారంతో అన్‌లాక్ పవర్ ఆఫ్ ఏఐ టూల్స్ అనే అంశంపై స్థానిక కళాశాలలో మూడురోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ బుధవారంతో ముగిసింది. వర్క్‌షాప్ కన్వీనర్లుగా సత్యశ్రీ, ఎస్.ఎం.రాయ్‌చౌదరి, కోఆర్డినేటర్లుగా బీవీ ప్రవీణ్‌కుమార్, ఎం.చైతన్య వ్యవహరించారు.

115 మందికి ఉచిత వైద్య పరీక్షలు

కానూరు: కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో జరుగుతున్న మెగా వైద్య శిబిరంలో రెండో రోజు బుధవారం 115 మంది వర్సిటీ సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్యూర్ విజన్ ఐ లేజర్ సెంటర్, పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్, ఆపిల్ డెంటల్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో దంత, కంటి పరీక్షలు, కార్డియాలజీ పరీక్షలు చేశారు.

శ్రీకాకుళం జిల్లాకు సర్దార్ గౌతు లచ్చన్న పేరు పెట్టాలి

ఉయ్యూరు: స్వాతంత్ర సమరయోధుడుగా, ఉమ్మడి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కోసం ఉద్యమ పోరాటాలు చేసిన సర్దార్ గౌతు లచ్చన్న పేరు శ్రీకాకుళం జిల్లాకు పెట్టాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్‌ను అమరావతిలో కలిసి వినతిపత్రం అందచేసినట్టు తెలిపారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన



కడవకొల్లులో ముంపునకుగురైన వరి పొలాలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

ఉయ్యూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి పంటలో తగు సమయానుకూల జాగ్రత్తలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డి.సుధారాణి రైతులకు సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం బుధవారం కడవకొల్లు, ఎగినపాడు గ్రామాల్లో క్షేత్రసందర్శన చేసి ముంపుకు గురైన వరి పొలాలను పరిశీలించారు. చెరకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త భాస్కర్‌రెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు రేవతి, నవీన్, మండల వ్యవసాయ అధికారి నిస్సీగ్రేస్, వీఏఏ సాయికిరణ్, ప్రియంవద పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కంకిపాడు: ఇటీవల కురిసిన భారీ వర్షానికి రైతులు అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ డి. సుధారాణి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించారు. శాస్త్రవేత్తలు విజయ్ భాస్కర్ రెడ్డి, రేవతి, నవీన్, కంకిపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి ఉషారాణి, ఏఈవో భవాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు కృష్ణాజిల్లా, కానూరు గ్రామ కాపురస్తులు మొహమ్మద్ మునాఫ్ గారి కుమారుడు మొహమ్మద్ రిజ్వాన్ గారి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా కృష్ణాజిల్లా, కానూరు కాపురస్తులు షేక్ కమల్ సాహెబ్ గారి కుమారుడు షేక్ మహబూబ్ సుభాని గారు ది.19-12-2023వ తేదీన సయ్యద్ ఖాసిం గారి కుమారుడు సయ్యద్ అహ్మద్ హుస్సేన్ గారి వలన క్రయం పొంది శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 17595/2023 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించి నేటి వరకు వారికి మాత్రమే సర్వ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా క్లయింటు క్రయమును పొందుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింటు పేరగాని, వారు కోరిన వారి పేరున గాని రిజిష్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు దాఖలాస్తిపై ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణలు, తనఖాలు, కోర్టు దావాలు, డబల్ రిజిస్ట్రేషన్లు, క్లయిమ్‌లు, మైనరు హక్కులు, వారసత్వపు హక్కులు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 10 రోజుల లోపల చేరునట్లుగా ఎక్నాలెడ్జిమెంట్ గల రిజిష్టరు పోస్టు ద్వారా మా చిరునామాకు తెలియపరచవలసినది. అట్లు గడువు తేదీలోపు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు రానియెడల దిగువ షెడ్యూలు దాఖలాస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింటు క్రయమును పొందుదురు. గడువుతేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిమ్లు, చార్జీలు, అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు మా క్లయింటును బద్ధులను చేయజాలవని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో వై.యస్.ఆర్ తాడిగడప మున్సిపల్ ఏరియాలో చేరిన కానూరు రీ. సర్వే నెం. 204/3రు, వి.జి.టి.యమ్. ఉడా వారి వలన ఎల్.ఆర్.నెం.సి8 / 3684 / 89, తేది. 22-08-1991 గా అప్రై చేయబడిన ఎల్.పి.నెం. 37/1994రుగా అప్రూవల్ కాబడిన ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.16 పార్టు రు దాఖలా చ.గ.60.5ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు : పఠాన్ అహ్మద్ ఖాన్ గారి ఆస్తి, దక్షిణం : సయ్యద్ మహబూబ్ సుభాని గారి ఆస్తి, పడమర: సయ్యద్ బడేమియా గారి ఆస్తి, ఉత్తరం : అ.33.0 లు వెడల్పు గల రోడ్డు.

యలమంచిలి రామకృష్ణ, యలమంచిలి యశస్విని పద్మావతి, న్యాయవాదులు
షాపు నెం. 10, రాధాకృష్ణ రెసిడెన్సి, న్యూ ఆర్.టి.సి. కాలనీ,
విజయవాడ పటమట, విజయవాడ- 7,
తేది:20-08-2025 సెల్ : 9494623679, 9959454322

ప్రకటన

మా క్లయింటు కృష్ణాజిల్లా, కానూరు గ్రామ కాపురస్తులు మొహమ్మద్ మునాఫ్ గారి కుమారుడు మొహమ్మద్ రిజ్వాన్ గారి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా కృష్ణాజిల్లా, కానూరు కాపురస్తులు షేక్ సుభాని గారి భార్య షేక్ షరీఫున్నీసా గారు ది.01.02.2024వ తేదీన పఠాన్ బాజీ ఖాన్ గారి కుమారుడు పఠాన్ అహ్మద్ ఖాన్ గారి వలన క్రయం పొంది శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 1668/2024 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించి నేటి వరకు వారికి మాత్రమే సర్వ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా క్లయింటు క్రయమును పొందుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింటు పేరగాని, వారు కోరిన వారి పేరున గాని రిజిష్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు దాఖలాస్తిపై ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణలు, తనఖాలు, కోర్టు దావాలు, డబల్ రిజిస్ట్రేషన్లు, క్లయిమ్ లు, మైనరు హక్కులు, వారసత్వపు హక్కులు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 10 రోజుల లోపల చేరునట్లుగా ఎక్నాలెడ్జిమెంట్ గల రిజిష్టరు పోస్టుద్వారా మా చిరునామాకు తెలియపరచవలసినది. అట్లు గడువు తేదీలోపు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు రానియెడల దిగువ షెడ్యూలు దాఖలాస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింటు క్రయమును పొందుదురు. గడువుతేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిమ్లు, చార్జీలు, అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు మా క్లయింటును బద్ధులను చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో వై.యస్.ఆర్ తాడిగడప మున్సిపల్ ఏరియాలో చేరిన కానూరు రీ. సర్వే నెం. 204/3రు, వి.జి.టి.యమ్. ఉడా వారి వలన ఎల్.ఆర్.నెం. సి8/ 3684/89, తేది.22.08.1991 గా అప్రూవల్ పొందిన దర్మిలా ఎల్.పి.నెం.37/1994రుగా అప్రూవల్ . కాబడిన ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.16 పార్టు రు దాఖలా చ.గ.60.44ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: అ.33.0 లు వెడల్పు గల రోడ్డు దక్షిణం: సయ్యద్ మహబూబ్ సుభాని గారి ఆస్తి పడమర: పఠాన్ అహ్మద్ ఖాన్ గారి ఆస్తి ఉత్తరం: అ.33.0 లు వెడల్పు గల రోడ్డు.

యలమంచిలి రామకృష్ణ,యలమంచిలి యశస్విని పద్మావతి, న్యాయవాదులు
విజయవాడ షాపు నెం. 10, రాధాకృష్ణ రెసిడెన్సి, న్యూ ఆర్.టి.సి. కాలనీ, పటమట,
తేది:20.08.2025 విజయవాడ- 7. ఫోన్ నెం. : 9494623679, 9959454322

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209477

24/7 అంబులెన్స్ సర్వీస్

» వేళంగణిమాత అంబులెన్స్ సర్వీస్: A/C వెంటిలేటర్ & రన్నింగ్ ఫ్రీజర్ బాక్స్ సదుపాయం కలదు. ఆల్ ఇండియా అంబులెన్స్ సర్వీస్ కలదు. ✆ 93911 15067, 88815 38888
AJB-209479

FLAT FOR SALE

» 21 లక్షలకే గొల్లపూడిలో 600 Sft. 1st ఫ్లోర్ 2B/R తూర్పు ఫేస్ గ్రూప్ హౌస్, 24 లక్షలకే కేదారేశ్వరపేట 2 B/R గ్రూప్ హౌస్ అమ్మకం. సంప్ర. 93810 60509
AJB - 209475

EDUCATION

» PRABHAS COLLEGES, VJA: REGULAR/DIST/ONLINE: MBA, MCA, MA, M.Com, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.:10-8-2025. Ph: 99634 72800, 99634 72819, 94935 32525.
AJB-81

» Admissions from 18th Aug into ANU Regular BA, BCom and BSc AI & CSc, Scholarships available for qualified. PLNM Degree College, Opp ANU, Cont: 9177408565, 9642656449
AJG-248618

» Distance Admissions: BA, BCom, BSc:CBZ, MPC, MStC, MPCs, PG Arts & Commerce Contact : 7997570408
AJG-248619

WANTED

» ప్రముఖ ట్రావెల్స్ నందు పనిచేయుటకు Computer పరిజ్ఞానం కలిగిన Female కావలెను. సంప్రదించండి : సెల్ నెంబర్: 78160 53301
AJB-235620

» మురళీ రిసార్ట్స్ విజయవాడ నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను. హౌస్ కీపింగ్ ఎగ్జిక్యూటివ్స్ / సూపర్‌వైజర్, హౌస్ కీపింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, ఎలక్ట్రీషియన్. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి : 7288885598
AJB-615


TO-LET

» విజయవాడ, గాయత్రి నగర్, ఆచార్య రంగా వీధిలో 2 BHK ఫస్ట్ ఫ్లోర్, ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు. సెల్ : 9246471857, 9848926691
AJB-235748

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకుల బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా చెల్లించబడిన /క్లెయిమ్స్‌కు, వీటి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/-
కలర్ 30% EXTRA
1 లైన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



విజయవాడ : జయరామ్
బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్ | విజయవాడ : ఊర్వశి INOX
ఎంజీరోడ్ : లైలా INOX | పామర్రు : రవీంద్రసినిమాస్
లబ్బీపేట : పీవీపీ సినీపోలిస్ | మంగళగిరి : మినీవేవతి
లబ్బీపేట : పీవీఆర్ సినిమాస్ | మంగళగిరి : వరం PVR INOX
పటమట : LEPL INOX | గుడివాడ : భాస్కర్
ఉయ్యూరు : పవర్ సినిమాస్ | జగ్గయ్యపేట : శ్రీకాంత్ సినిమాస్

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరాలకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
విన్‌టౌన్, భవానీపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

● అప్రమత్తమైన అధికారులు ● పరివాహక గ్రామాల్లో హై అలర్ట్

జగ్గయ్యపేట రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి ఎగువ నుంచి వస్తున్న వరదతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. పరివాహక గ్రామాలైన రావిరాల, వేదాద్రి, ముక్త్యాల వద్ద రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ అధికారులు బుధవారం హై అలెర్ట్ ప్రకటించి గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు. పాలేరు, కృష్ణ సంగమ ప్రాంతం రావిరాల గ్రామం ముంపునకు గురయ్యే అవకాశం ఉండటంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు గ్రామంలో పర్యటించారు. పులిచింతల నుంచి దిగువకు 14 గేట్లను 4 మీటర్ల మేర ఎత్తి 4.90 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదలవుతున్నాయని అధికారులు అంటున్నారు. కృష్ణానదికి ఎగువ ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ఆయా ప్రాజెక్టులు నిండి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. రెండు రోజుల్లో 5.50 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయవచ్చనే అంచనాలతో అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలోని కొండపై పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఎక్స్‌కవేటర్‌తో శుభ్రం చేస్తున్నారు. అంతే కాకుండా ఆయా శాఖల అధికారులు ఇంటింటికీ వెళ్లి వరదపై అవగాహన కలిగించటంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర సామగ్రి సిద్ధం చేసుకోవాలని పునరావాస కేంద్రానికి తరలేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. పశు సంపదను సురక్షిత ప్రాంతాలకు పంపాలన్నారు. తహసీల్దార్ మనోహర్, ఎంపీడీవో నితిన్, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



ముక్త్యాల వద్ద పరుగులు పెడుతున్న కృష్ణమ్మ, ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు





పులిగడ్డ అక్విడెక్ట్ వద్ద వరద ఉధృతి, పాత ఎడ్లంక వద్ద కూలేందుకు సిద్ధంగా ఉన్న ఆలయం

కొనసాగుతున్న వరద ప్రవాహం

అవనిగడ్డ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజీ నుంచి విడుదలవుతున్న వరద నీరు కారణంగా పులిగడ్డ అక్విడెక్ట్ వద్ద దాదాపు 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో ఈ ప్రాంతంలోని సర్ ప్లస్ చానల్ ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణానది గర్భంలోని తీర ప్రాంతాల గ్రామాల ప్రజలు ప్రస్తుతం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరో 2 రోజులపాటు ఇదే తరహాలో వరద నీటి ప్రవాహం ఉన్నా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. కృష్ణానది గర్భంలోని పాత ఎడ్లంక నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పడవలో ప్రయాణం సాగిస్తున్నారు. ముఖ్యంగా చదువు కోసం వచ్చే విద్యార్థులతోపాటు రోజువారీ కూలీ చేసుకుని జీవనం గడిపే వారు కాజ్‌వే లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కూలేందుకు సిద్ధంగా ఆలయం

మండల పరిధిలోని పాత ఎడ్లంకలోని తిరుపతమ్మ తల్లి ఆలయం ఏ క్షణాన కూలిపోతుందో తెలియని పరిస్థితి. ఐదు రోజులుగా వరద తాకిడికి ఈ దేవాలయం క్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందోనని ఆందోళనలో ఉన్నారు. వరదల సమయంలో తమను పట్టించుకునేవారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● నాగాయలంక రేవులో వరదను పరిశీలించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

నాగాయలంక, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలోకి వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా తీరప్రాంత ప్రజలను కాపాడేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగాయలంకలోని రేవులో వరద ప్రవాహాన్ని పుష్కరఘాట్ నుంచి తహసీల్దార్ వీరాంజనేయ ప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ గణపతి, ఏఈ రవితేజతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. వరద ప్రవాహం పెరుగుతుంటే నది పరివాహక ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సంసిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. డీసీ ఛైర్మన్ బండ్రెడ్డి నాగమల్లిఖార్జునరావు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మండవ బాలవర్థిరావు, మెండు లక్ష్మణరావు, తలశిల స్వర్ణలత, తలశిల వెంకట నరసింహారావు, కర్రి కృష్ణమూర్తి, బండ్రెడ్డి మల్లిఖార్జున్, తలశిల శివరామకృష్ణ, మండలి ఉదయభాస్కర్, తలశిల శివశంకర్‌తో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

ఏటిమొగ కరకట్టకు తాత్కాలిక మరమ్మతులు

నాగాయలంక రేవులో వరద ఉధృతి పెరగటంతో ఏటిమొగలో బలహీనంగా ఉన్న కరకట్టకు అధికారులు బుధవారం ఇసుక బస్తాలు వేసి పటిష్ఠం చేస్తున్నారు. తహసీల్దార్ వీరాంజనేయ ప్రసాద్, ఇరిగేషన్ డిఈఈ బీటీఎస్ గణపతి, ఏఈ పీ రవితేజ పనులు పర్యవేక్షించారు.

కరకట్ట రక్షణ పనుల పరిశీలన

కోడూరు: వరద నేపథ్యంలో ఉల్లిపాలెం సమీపంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కృష్ణానది కరకట్ట రక్షణ పనులను బుధవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఉల్లిపాలెం అవుట్‌ఫాల్స్ స్లూయిస్‌కు ఎగువ పక్క ఒకచోట, దిగువ పక్క రెండు చోట్ల కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి బాదుల పాతి, తడికెలు, పట్టాలు అడ్డం పెట్టి ఇసుక మూటలు వేస్తున్నట్టు ఇరిగేషన్ డీఈఈ గణపతి ఎమ్మెల్యేకు వివరించారు. విశ్వనాథపల్లి, పిట్టలంక, లింగన్నకోడు, కోడూరు, ఉల్లిపాలెం అవుట్ ఫాల్ స్లూయిజ్ నుంచి వరదనీరు డ్రైనేజీ ద్వారా ఎగువకు రాకుండా అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు డీఈఈ తెలిపారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వరద ఉధృతి తగ్గేవరకు అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, కోడూరు టౌన్ అధ్యక్షుడు కోట రాంబాబు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, మార్కెటింగ్ యార్డు కమిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షుడు ఇజ్జినేని శివాజీ, అప్పికట్ల వినోద్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇసుక బస్తాలు తీసుకెళ్తున్న కూలీలు



ద్వీపానికి రెండు మూడు అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్న కృష్ణమ్మ

ద్వీపానికి చేరువగా వరద..!

● రెండో ప్రమాద హెచ్చరిక వస్తే ద్వీపం మునకే..!
● బోటింగ్ మూసివేత.. ఫర్నిచర్‌కు భద్రత

ఆంధ్రజ్యోతి, విజయవాడ: భవానీ ద్వీపానికి చేరువగా వరద ప్రవహిస్తోంది. కృష్ణానదికి బుధవారం రాత్రి 9గంటలకు బ్యారేజీకి 4.64 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. ఎగువ నుంచి ఇంకా వరద పెరిగితే మాత్రం భవానీ ఐల్యాండ్‌లోకి నీరు ప్రవేశించే అవకాశం ఉంది. బుధవారం మాత్రం ఐల్యాండ్‌కు రెండడుగుల మట్టం దిగువ వరకు వరద వచ్చింది. ఈ నేపథ్యంలో పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అధికారులు బోటింగ్‌ను నిలిపేశారు. బోట్లన్నింటినీ బెర్మ్‌పార్క్ ఒడ్డున ఉన్న బోటింగ్ యూనిట్ వద్ద ఉంచారు. వరద ప్రవాహానికి బోట్లు కొట్టుకుపోకుండా పెద్దపెద్ద మోపులతో కట్టి బెర్మ్‌పార్క్‌లోని చెట్లకు బిగించి కట్టారు. ద్వీపానికి పూర్తిగా రాకపోకలు నిలిచాయి. మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ఇంకా పెరిగే అవకాశం ఉంది. మరో లక్ష క్యూసెక్కుల వరద నీరు పెరిగితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ అవుతుంది. అప్పుడు మాత్రం భవానీ ఐల్యాండ్ మీదుగా వరద ప్రవహించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ఏపీటీడీసీ సిబ్బంది భవానీ ద్వీపంలో ఫర్నిచర్‌ను కాటేజీలలోని ఎత్తు ప్రదేశాలో భద్రంగా ఉంచారు. సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు.

మచిలీపట్నం నార్త్‌మండల

ఆర్ఐను సరెండర్ చేయండి

● కలెక్టర్‌కు తహసీల్దార్ లేఖ

మచిలీపట్నం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం నార్త్‌మండలం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల మధ్య విభేదాలు ఇటీవల అధికమయ్యాయి. అధికారికి, సిబ్బందికి పొసగక ఒకరిపైనొకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకునే వరకు వెళ్లడం, కార్యాలయంలో ఎవరిచిత్తానుసారంగా వారు వ్యవహరించడం అధికారుల్లో చర్చకు దారితీస్తోంది. తాజాగా తహసీల్దార్ నాగభూషణం కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న శేఖర్‌ను కలెక్టర్‌కు సరెండర్ చేయాలని తహసీల్దార్ ఆర్డీవో కార్యాలయానికి లేఖ రాయడం వివాదాస్పదమైంది. ఈనెల 13 నుంచి ఆర్ఐ శేఖర్ కార్యాలయానికి రావడం లేదని, రావాలని చెప్పినా, వినడం లేదని లేఖలో పేర్కొన్నారు. దీంతోపాటు ఈనెల 15న పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు ఆర్ఐ దూరంగా ఉన్నట్టు లేఖలో వివరించారు. అధికారులకు, ఆర్ఐకు మధ్య తీవ్ర విభేదాలు వల్లే ఆర్ఐ ఈనెల 13 నుంచి సెలవుపెట్టి విధులకు దూరంగా ఉన్నట్టు సమాచారం. ఆర్ఐ సెలవు పెట్టడానికి కొన్ని ఆర్థికపరమైన , పరిపాలనపరమైన అంశాల్లో తేడాలు రావడంతోనే కార్యాలయానికి రావడం లేదని ఉద్యోగులు చెప్పుకుంటున్నారు. అయితే ఆర్ఐ మచిలీపట్నంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతున్నట్టు ఉద్యోగులు చెబుతున్నారు. కొన్నిరోజులుగా ఉద్యోగుల మధ్య విభేదాలు ముదిరి పాకాన పడ్డాయని, అందుకే ఆర్ఐను సరెండర్ చేయాలని తహసీల్దార్ లేఖ రాసేవరకు వ్యవహారం వెళ్లిందని వారు అంటున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి తహసీల్దార్ కార్యాలయం పనితీరును చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.

17 మంది పీపీలు, ఏపీపీలపై క్రమశిక్షణ చర్యలు

విజయవాడ లీగల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు ఉల్లంఘించినందుకు రాష్ట్రంలోని 17 మంది పీపీలు, ఏపీపీలపై ప్రభుత్వం బుధవారం క్రమశిక్షణా చర్యలు తీసుకొంది. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ (డీవోపీ) బైరా రామకోటేశ్వరరావు సిఫార్సు మేరకు ప్రభుత్వం వీరందరిపై వేటు వేసింది. వీరిలో మచిలీపట్నం అదనపు జడ్జి కోర్టు ఏపీపీ సియ్యాద్రి చిన్నారావు, గుడివాడ 11వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏపీపీ షేక్ రెహ్మతుల్లాపై ప్రభుత్వం వేటు వేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావును ప్రభుత్వం ఆదేశించింది.

ఆశలు మీరి వ్యసనాలతో కటకటాలు

● వేర్వేరు చోరీ కేసుల్లో ఇద్దరి అరెస్టు ● బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం

విజయవాడ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రోజుకో యువతితో గడుపుతాడు. వాళ్లు ఎంత అడిగితే అంత ఇస్తాడు. అందుకోసం ఇళ్లకు కన్నం వేస్తాడు. ఇది ఓ ఆటోడ్రైవర్ నిజ స్వరూపం. ఆమెకు ఆభరణాలంటే ఆశ. ధగధగలాడే బంగారు వస్తువులు ధరించాలన్న కోరిక. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. దీంతో పనిచేసే ఇళ్లల్లో వస్తువులను మాయం చేసింది. ఆశలు, కోరికలతో చోరీలు చేస్తున్న ఈ ఇద్దరు వేర్వేరు వ్యక్తులను పటమట పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సెంట్రల్ జోన్ ఏసీపీ కే దామోదరరావు, పటమట ఇన్‌స్పెక్టర్ వీ పవన్‌కిషోర్, క్రైమ్స్ ఏఎస్ఐ గోపి బుధవారం వెల్లడించారు.



కేసుల వివరాలు చెబుతున్న ఏసీపీ దామోదరరావు

శృంగారం కోసం చోరీలు

గుంటూరు జిల్లా అడవితక్కెళ్లపాడులో నల్లపాడు పోలీస్‌స్టేషన్ ఎదురుగా న్యూరాజీవ్ గృహకల్ప అపార్టుమెంట్‌లో ఉంటున్న ఉప్పాల సురేష్ ఆటోడ్రైవర్. అతడికి భార్య, కుమార్తె. కొద్దిరోజుల క్రితం స్వర్ణభారతి నగర్‌లోని జేకేసీ రోడ్డులోకి నివాసం మార్చుకున్నాడు. ఏడో తరగతి వరకే చదువుకున్న సురేష్ చిన్న వయసులోనే వ్యసనాలకు అలవాటు పడ్డాడు. ఆటోడ్రైవర్‌గా మారక మరింత పెరిగాయి. గుంటూరులో ఆటో నడుపుతూ రోజుకో అమ్మాయిలతో గడిపేవాడు. వ్యభిచారగృహాలు నిర్వహించే వారితో సంబంధాలు నడుపుతూ మహిళలను లాడ్జిలకు తీసుకెళ్లేవాడు. తనతో గడిపిన యువతులు, మహిళలకు వేలాది రూపాయలిచ్చేవాడు. ఒక్కొక్కరికి రూ.7వేల నుంచి రూ.15వేల వరకు చెల్లించేవాడు. ఓ కళాశాల విద్యార్థిని అయితే రూ.20వేలు ఇచ్చాడు. తనతో గడిపే అమ్మాయిలు, మహిళలకు డబ్బులివ్వడానికి చోరీల మొదలుపెట్టాడు. ఈ క్రమంలో గత నెలలో సురేష్ బస్సులో హైదరాబాద్ వెళ్లాడు. కాచిగూడలో ఓ ఇంటి ముందు పెట్టిన బైక్‌ను 28న చోరీ చేశాడు. అక్కడి నుంచి బైక్‌పై విజయవాడకు చేరుకున్నాడు. గత నెల 31న అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు ఇంటికి సమీపాన ఉండే బైసాని జనార్ధన్ ఇంట్లో చోరీ చేశాడు. జనార్ధన్ తన కుమారుడికి 27న వివాహం చేసి, శ్రీశైలం దర్శనానికి వెళ్లారు. 31న రాత్రి ఇంట్లోకి చొరబడిన నిందితుడు బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించాడు. ఈనెల 1న ఇంటికి వచ్చిన పని మనిషి తాళాలు పగలుగొట్టి ఉండడాన్ని గమనించి సమాచారం ఇచ్చింది. చోరీ తర్వాత సురేష్ బైక్‌పై మళ్లీ హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఎక్కడ చోరీ చేశాడో అక్కడే బైక్‌ను పెట్టేశాడు. అక్కడి నుంచి రైలులో గుంటూరుకు చేరుకుని వినుకొండ వెళ్లాడు. అక్కడ కొన్ని వస్తువులను తాకట్టు పెట్టాడు. తర్వాత విశాఖపట్నం వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను తాకట్టు పెట్టాడు. కొన్ని వస్తువులను మాత్రం తన వెంట పెట్టుకున్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలంలో లభించిన వేలిముద్రలను పరిశీలించి సురేష్‌ను బెంజ్‌సర్కిల్ వద్ద బుధవారం అరెస్టు చేశారు. అతడి నుంచి 130 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇతడిపై వినుకొండ, గుంటూరు పట్టాభిపురం పోలీసు స్టేషన్లలో కేసులున్నాయి.

ధగ'ధగా'..!

పెనమలూరు మండలం కానూరుకు చెందిన దేవరకొండ తేజశ్రీ ఇళ్లలో పనులు చేస్తుంటుంది. భర్త వెంకటరత్నం కారుడ్రైవర్. తేజశ్రీకి బంగారు ఆభరణాలంటే ఇష్టం. వాటిని ధరించి ధగధగ మెరవాలన్నది కోరిక. ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదు. అందుకే ఆమె తన కంటపడినవన్నీ కాజేయాలని నిర్ణయించుకుంది. అన్నపూర్ణ థియేటర్ యజమాని అడుసుమిల్లి బాబు శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ 5వ నంబరు రోడ్డులో నివాసం ఉంటున్నారు. కొద్దిరోజుల క్రితం తేజశ్రీ పనికి చేరింది. బాబు, ఆయన సతీమణి శివలీల మాత్రమే ఉంటారు. ఇంటి ఆవరణలో తేజశ్రీ కుటుంబం ఉండడానికి గదిని కేటాయించారు. తేజశ్రీ కాకుండా మరో ఇద్దరు ఇంట్లో పనిచేస్తారు. వాళ్లిద్దరూ రోజు వచ్చి పని ముగించుకుని వెళ్లిపోతారు. తేజశ్రీ మాత్రమే ఇంట్లో ఉంటోంది. 4 రోజుల క్రితం తేజశ్రీ ఇంట్లో పనిచేస్తూ గదిలోని బంగారు ఆభరణాలు మాయం చేసింది. శివలీల పని మనుషులను ప్రశ్నించారు. తమకేమీ తెలియదని వారు చెప్పడంతో పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కొన్ని వేలిముద్రల నమూనాలను సేకరించారు. వాటిలో తేజశ్రీ వేలిముద్రలు సరిపోవడంతో అరెస్టు చేశారు. నిందితురాలి నుంచి 40 గ్రాముల వజ్రాలు పొదిగిన బంగారు గాజులు, 114 గ్రాముల వివిధ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.13.80 లక్షలు ఉంటుందని తెలిపారు.

జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పఠాన్

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పఠాన్ షరీఫ్ ఇమాన్ ఖాన్ ఎన్నికయ్యారు. బుధవారం ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన సంఘ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శిగా టీ నాగపోతరావు, కోశాధికారిగా వాసుదేవమూర్తి, కార్యవర్గసభ్యులుగా డీ లక్ష్మి, పావని, మేరీమాత ఎన్నికయ్యారు. కాగా బందరు మండల కమిటీ అధ్యక్షుడుగా బీ శేషగిరి, కార్యదర్శిగా పామి దత్తు, కోశాధికారి మారిశెట్టి రత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా పీ సుజాత, ఎస్ ఎన్ సురేష్, డీ లక్ష్మి ఎన్నికయ్యారు. ప్రముఖ ఈఎన్‌టీ వైద్యుడు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ అరుణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు బీఆర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షుడు ఏ కోటేశ్వరరావు, కార్యదర్శి జీ నందగోపాల్, కోశాధికారి డేవిడ్‌రాజు, రాజారత్నం, సందీప్‌కుమార్, దుర్గారావు, మల్లిఖార్జునరెడ్డి మాట్లాడారు.



ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ

లింగబేధాలు లేనప్పుడే అభివృద్ధి

● రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శైలజ

విజయవాడ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతివ్యక్తికి అవకాశాలు, వనరులు, నాయకత్వ లక్షణాల్లో లింగబేధాలు లేనప్పుడే అందరికీ భవిష్యత్తు లభిస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో 'సమాన భవిష్యత్తును రూపొందించడం - సమతుల్యతతో నాయకత్వం' అనే థీమ్‌తో నిర్వహించిన లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. లింగ సమానత్వం, మహిళా సాధికారిత పెంపొందించడంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కాన్‌క్లేవ్ ఒక కొత్త నాయకత్వం ఏర్పడడానికి, లక్షణాలు పెంపొందించుకోవడానికి అద్భుతమైన వేదికని ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ రాష్ట్ర ఛైర్‌ఉమెన్ (ఐడబ్ల్యూఎన్), అవెరా సహ వ్యవస్థాపకురాలు చందిని చందన అన్నారు. డీసీపీ సరిత మాట్లాడుతూ లింగబేధం లేని నాయకత్వం అనేది స్థిరమైన వృద్ధికి మూలస్తంభమన్నారు. వైవిధ్యభరిత నాయకత్వ బృందాలున్న సంస్థలు 19 శాతం అధిక ఆవిష్కరణలకు అవకాశం ఉందని, లింగబేధం లేనిచోట పోటీతత్వాన్ని ఉంటుందన్నారు. ఐడబ్ల్యూఎన్ సదరన్ రీజన్ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ఆర్కా ఇండియా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రియ బాలగోపాల్, సీఐఐ రాష్ట్ర ఛైర్మన్ మురళీ కృష్ణ గన్నమని, చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, ఇండ్లాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విశాల్ ఇండ్ల, ఐడబ్ల్యూఎన్ రాష్ట్ర వైస్ ఛైర్ పర్సన్ డాక్టర్ ఉషా పొంటుల పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వర్సిటీ వీసీ వెంకటేశ్వరరావు, ప్రొ వీసీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్ర తదితరులు


జాతీయ రోబోటిక్స్ పోటీలకు సిద్ధార్థ ఆతిథ్యం

● వచ్చేనెల 18, 19న రోబో ఎక్స్-2025

కానూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కానూరులోని సిద్ధార్థ డీమ్డ్ వర్సిటీ, వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం జాతీయ రోబోటిక్ పోటీలకు ఆతిథ్యం ఇస్తుంది. రోబో ఎక్స్-2025 పేరున సెప్టెంబర్ 18, 19న సిద్ధార్థ వర్సిటీలో ఈ పోటీలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం సిద్ధార్థ డీమ్డ్ వర్సిటీలోని వీసీ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ పరుచూరి వెంకటేశ్వరరావు, ప్రొ వీసీ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ ఎం రవిచంద్ర, పలువురు ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోబో ఎక్స్-2025 అనేది విద్యార్థుల మధ్య ఒక పోటీ మాత్రమే కాదని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే వేడుకన్నారు. ఇందులో భాగంగా రోబోటిక్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలు ముఖ్యంగా స్మార్ట్ ఆటోమేషన్, మెకాట్రోనిక్స్, ఏ1- ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్‌పై జరుగుతాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్ రవికుమార్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్‌లు డాక్టర్ జీ దిల్లీబాబు, డాక్టర్ ఎం సుమలత, డాక్టర్ బీ సుప్రజరెడ్డి, విద్యార్థి కో-ఆర్డినేటర్లు జే తేజ అమరేశ్వర్, ఎం ఫయాజ్, ఎం ప్రవల్లిక, ఎస్ హర్షిత పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ విక్రయాన్ని అడ్డుకోవాలి

● మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు



గాంధీనగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పంపుసెట్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించరాదని సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు స్వాగతించారు. నివాస గృహాలు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలకు కూడా బిగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. విద్యుత్ బిల్లు 2020 పార్లమెంట్‌లో చట్టం కాకపోయినా ఎలక్ట్రిసిటీ రూల్స్ 2020 ద్వారా బడా విద్యుత్ ఉత్పత్తిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు రూపొందించబడిన టారిఫ్ విధానానికి స్వస్తి పలికి రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులను అధిక విద్యుత్ బిల్లుల బారి నుంచి తప్పించాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన షిరిడి సాయి ఎలక్ట్రికల్ సంస్థకు చెందిన ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు నెల్లూరు జిల్లా కరేడు గ్రామం వద్ద మామిడి తోటలతో పాటు మూడు పంటలు పండే వ్యవసాయ భూములు 8360 ఎకరాల భూసేకరణపై రాష్ట్ర ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. 32మంది బలిదానాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను డిసెంబర్‌లోగా వందశాతం విక్రయించేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. ఈ చర్యను నిలుపుదల చేసేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడ్డుకోవాలని లేదంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. సుమారు రూ.5 లక్షల కోట్ల విలువైన ప్లాంట్ భూములను కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు.



ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, రమణను సత్కరిస్తున్న ఎన్జీవో నేతలు

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల అసంతృప్తి

● ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

గాంధీనగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన విద్యాసాగర్, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఎన్జీవో రాష్ట్ర ప్రధానకార్యదర్శి డీవీ రమణను గాంధీనగర్‌లోని ఎన్జీవోహోంలో బుధవారం ఎన్జీవో నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఇది జాతీయస్థాయిలో ఏపీ ఎన్జీవో నాయకత్వానికి దక్కిన గౌరవమన్నారు. ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఉద్యోగుల చట్టబద్ధమైన అన్ని హక్కులను సాధిస్తామన్నారు. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వీవీ ప్రసాద్, కార్యదర్శి పీ రమేష్, కోశాధికారి బీ సతీష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీవీ రమణ, నగర అధ్యక్ష, కార్యదర్శులు సీవీఆర్ ప్రసాద్, ఎస్‌కే నజీరుద్దీన్, ఉపాధ్యక్షుడు సీహెచ్ మధుసూదనరావు, ఖాసీం సాహెబ్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు సాంబశివరావు, మహిళా ప్రతినిధి రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

బార్ షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

గుడివాడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన ఎక్సైజ్ బార్ పాలసీలో భాగంగా 2025-26 సంవత్సరాలకు గాను గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గుడివాడ మున్సిపాల్టీ పరిధిలోని 10బార్‌లు, ఒక బార్‌ను గౌడ కులస్తులకు కేటాయించామని, ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ వెంకటరమణ తెలిపారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, లేదా హైబ్రిడ్ మోడల్‌లో పంపించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ రుసుం కింద రూ.5లక్షలు, దరఖాస్తు ఫీజు రూ.10వేలు చెల్లించాలని సూచించారు. ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. 30వ తేదీన డ్రా తీసి లబ్ధిదారులకు మద్యం దుకాణాలను కేటాయిస్తామని ఎక్సైజ్ సీఐ వెంకటరమణ తెలిపారు.

కుక్కల బెడద తప్పేదెలా..!

- వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు
- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - పామర్రు): పామర్రులో పలు వార్డుల్లో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తుండటంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఏవీధిలో చూసినా వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తుండడంతో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, ద్విచక్ర వాహనదారులు హడలిపోతున్నారు. ఒక్కోవార్డులో దాదాపు 15నుంచి 20 వరకు వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. రాత్రి సమయాల్లో అయితే వాటి నుంచి తప్పుకునేందుకు ప్రజలు చేతిలో కర్రలు,రాళ్ల పట్టుకుని బజార్లు తీరగాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు, చిన్నారులు రాకపోకల సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు వీధి కుక్కలు ద్విచక్రవాహనదారుల వెంటపడడంతో వాటినుంచి తప్పించుకునే క్రమంలో వాహదారులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారీన పడకతప్పడం లేదు. ఉదయం వాకింగ్‌కు వెళ్తున్న పలువురు మహిళలను, వృద్ధులను అవి గాయ పరుస్తుండడంతో తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కుక్కల బారిన పడకుండా ప్రజాఆరోగ్యశాఖ(శానిటరి విభాగం)చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పామర్రుల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న గ్రామ సింహాలు

కుక్కలను నియంత్రించాలి



గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. బయటకు రావలంటేనే ఎప్పుడు ఏం జరుగుతుందోన్న భయాందోళనకు గురవుతున్నాం. గ్రామ పంచాయతీ అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

అల్లంశెట్టి గోపి, స్థానికుడు

బయటకు రావాలంటేనే భయమేస్తోంది



మసీదు సెంటర్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తున్నాయి. తెల్లవారు జాము మసీదులో ప్రార్థనలకు వెళ్లాటంటే భయమేస్తుంది. చాల భయంగా ఉంది. తక్షణమే వాటిని నియంత్రణకు చర్యలు తీసుకోని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.

కలామ్, విద్యార్థి

కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం



కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నాం. పాలక వర్గంతో చర్చించి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడతాం.

సుధాకర్ ,శానిటరి అధికారి



విజేతలను అభినందిస్తున్న లక్ష్మీప్రసాద్

కరాటేలో కేకేఆర్స్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని పర్వతరెడ్డి ఆనంద్ మినీ స్టేడియంలో సికోకాయ్ కరాటే ఆంధ్రప్రదేశ్, స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం జిల్లా అనుబంధ సంస్థ సిద్ధార్థ కరాటే-డో-అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 17వతేదీన నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ -2025లో స్థానిక డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు పలు అంశాల్లో ప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాల ఆవరణలో పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14సంవత్సరాల లోపు బాలికల వ్యక్తిగత కటా విభాగంలో బి.చాతుర్య, కె.ధాత్రికలు బంగారు పతకాలు సాధించారు. ఎస్.రిషిత వెండి పతకం, ఎస్ కారుణ్య కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. కోచ్ ఎస్.వెంకటేశ్వరరావులను సత్యారామ్, జ్యోతి, అభినందించారు.

నోటీసులు అందుకున్న పెన్షన్ దారులు అప్పీల్ చేసుకోవాలి

పెదపారుపూడి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పెదపారుపూడి మండలంలోని గ్రామపంచాయతీల్లో ప్రస్తుతం వికలాంగుల పెన్షన్ పొందుతూ పెన్షన్ రద్దు, పెన్షన్ రకంతో మార్పుతో నోటీసులు అందుకున్న వికలాంగులైన పెన్షన్ దారులు అప్పీల్ చేసుకొనదలిస్తే ఎంపీడీవో కార్యాలయంలో అప్పీలు చేసుకోవచ్చునని ఎంపీడీవో విమాదేవి తెలిపారు. అప్పీలు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు నకలు, పెన్షన్ రద్దు, పెన్షన్ మార్పు నోటీసు, సదరం సర్టిఫికెట్ పాతది, సదరం సర్టిఫికెట్ కొత్తగా అలాగే పెన్షన్‌దారుడు ఏదైనా హాస్పటల్‌లో చికిత్స పొందినా, పొందుతున్న డాక్యుమెంట్స్ ఏమైనా ఉంటే అవి జతపరచి సమర్పించాలని కోరారు. అప్పీలు చేసుకున్న వారికి ఎంపీడీవో లాగిన్ నుంచి మరోసారి రీ అసెస్మెంట్ నోటీసు జారీ చేయనున్నామన్నారు. నోటీసు ఇచ్చిన తర్వాత మాత్రమే నిర్ధేశించిన ఆసుపత్రికి వెళ్లాలని ఎంపీడీవో కోరారు.

బ్రాహ్మణ వెల్ఫేర్ ఛైర్మన్‌ను కలిసిన అర్చక సంఘం

గుడ్లవల్లేరు : బ్రాహ్మణ వెల్ఫేర్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌ను బుధవారం గుడివాడ డివిజన్ అర్చక సంఘం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. అర్చక సమస్యలను వారితో ప్రస్తావించారు. కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు అగ్నిహోత్రం ఫణిగోపాల్, గుడివాడ డివిజన్ అధ్యక్షుడు రవణ మూర్తి, సెక్రటరీ వేదాంతం అప్పలాచార్యులు, ట్రజరర్ లంక గిరిచంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడ్లవల్లేరు, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి) : రైతాంగానికి చేయూతనిస్తూ రైతుల ఆకాంక్షలు నెరవేరే విధంగా పీఏసీఎస్‌ఎల త్రీమెన్ కమిటీలు పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం గుడ్లవల్లేరు పీఏసీఎస్ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని అధ్యక్షుడిగా యెనిగళ్ల నాగేశ్వరరావు, డైరెక్టర్లుగా చింతల సూర్యచంద్ర రావు, కల్యాణపు నవాబులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల ఆర్థిక ప్రగతి కోసం అహర్నిసలు ఆలోచనచేస్తా వారికి ప్రయోజనకరమైన నిర్ణయాలు చేస్తుంటారని రాము అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు , యెనిగళ్ళ నాగేశ్వరరావు, గుడ్లవల్లేరు టీడీపీ మండల అధ్యక్షుడు బాపయ్య చౌదరి, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బాబూరావు, గుడ్లవల్లేరు ఏఎంసీ ఛైర్మన్ రవికుమార్, గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి దిలీప్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు చిన్నారి, జిల్లా జనసేన కార్యదర్శి జగన్, పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు సొసైటీ త్రిమన్ కమిటీ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రావి,కొసరాజులు

గుడ్లవల్లేరు : అందరం కలసి ఐకమత్యంగా ఉన్నాం. కలసి పనిచేద్దాం ప్రతీ ఒక్కరం గట్టిగా పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రయోజనాలకు కృషి చేద్దాం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం ఆయన గుడ్లవల్లేరులో సొసైటీ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రంలో పాల్గొని మండల కార్యకర్తలకు నాయకులకు పలు సూచనలు చేశారు. కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ అవకాశాలు ఉన్నాయి. అందరూ కలసి పనిచేయండి అన్నారు. సమైక్యంగా ముందుకెళుతూ అభివృద్ధికి బాటలు వేద్దామన్నారు. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

కూచిపూడి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కోసూరు తురకపాలెంలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో రహదారి సమస్యలు, వి ద్యుత్ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. అలాగే స్థానిక ఉర్దూ పాఠశాల శ్లాబ్ దెబ్బతిని వర్షం కురుస్తుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకోవటంతోపాటు ప్రభుత్వం నుంచి ఒక్కొక్క కుటుంబానికి ఏమేరకు లబ్ధి చేకూరిందన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, దేవనేని రమేష్, యార్లగడ్డ శ్రీనివాసరావు, శీలం బాబురావు తదితరులు పాల్గొన్నారు.



కోసూరు తురకపాలెంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

కూచిపూడి : అనారోగ్యంతో బాధపడుతున్న పేద వర్గాలకు చెందిన ఇరు కుటుంబాల వారికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా బుధవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పెదముత్తేవికి చెందిన తోడేటి అగ్గిరాముడుకు రూ.20,524లు, దాసరి లోకేశ్ రూ.26,218లు చెక్కులను అందజేశారు. అంతకుముందుగా దివ్యాంగులైన కోసూరు గ్రామానికి చెందిన బొగ్గవరపు వెంకటేశ్వరరావు, నిడుమోలు వెంకటేశ్వరరావులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, దేవినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ : జయరామ్

బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	విజయవాడ : ఊర్వశి INOX
ఎంజిరోడ్ : లైలా INOX	పాయకాపురం : రవీంద్రసినిమాస్
లబ్బీపేట : పీవిపి సినీపోలీస్	మచిలీపట్నం : మినిరేవతి
లబ్బీపేట : పీవిఆర్‌సినిమాస్	మచిలీపట్నం : వరం PVR INOX
పటమట : LEPL INOX	గుడివాడ : భాస్కర్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్ సినిమాస్

తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

● వ్యవసాయ అధికారి బి.స్వర్ణలత

పామర్రు, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరిపైరుకు ఆశించే చీడ పీడలపట్ల గ్రామాల్లో రైతులు అవగాహన పెంపొందింప చేసుకుని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పామర్రు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.స్వర్ణలత అన్నారు. మండల పరిధిలోని రాపర్ల, జమీదగ్గుమిల్లి గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పోలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెగుళ్ల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపపట్టాన్నారు. మండల వ్యవసాయాధికారిణి వి. శివ నాగరాణి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా గ్రామాల రైతులు, వీఏఏలు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : రైతులు తమ పొలాల్లోని నీటిని తక్కువ మొత్తంలో నిల్వ చేసుకోవాలని ఏవో బోలెం అనంతలక్ష్మీ అన్నారు. బుధవారం దొండపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాల్లో ఎప్పటికప్పుడు నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, రసాయనిక ఎరువులు ఎక్కువ మోతాదులో వేయరాదని తెలిపారు. ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరి పైరుపై చీడపీడలు ఏమైనా ఉన్నట్లైతే సస్యరక్షణ చేపట్టాలని తెలిపారు. దుబ్బులు ఎక్కువగా చేస్తున్నందున రైతులు ప్రతి రోజు పొలంలో జరుగుతున్న మార్పులు చేర్పులు ఉంటే సంబంధిత వీఏఏలను సంప్రదించాలన్నారు. రైతులు, పాల్గొన్నారు.



తెగుళ్ల నివారణపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి స్వర్ణలత

స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు 25 నుంచి

గుడివాడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 25,26 తేదీల్లో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని అండర్-14, అండర్-16 విభాగాల్లో అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక స్టేడియం కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు, లాంగ్‌జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సంబంధిత ప్రధానోపాధ్యాయులతో పాఠశాల, స్టడీ సర్టిఫికేట్ లేదా ఆధార్ జిరాక్స్ కాపీ వయస్సు నిర్ధారణ సమర్పించి ఈ నెల 23వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 29వ తేదీన మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులను అందించనున్నామన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం. 70320 77735కు సంప్రదించాలని యలవర్తి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి రంగప్రసాద్ పాల్గొన్నారు.



అవార్డును చూపుతున్న శ్రీనివాసరావు

గుడివాడ : జిల్లాస్థాయిలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించినందుకు కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ అవార్డును అందుకోవడం అభినందనీయమని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు.

అచ్చెన్నాయుడిని కలిసిన రాచూరి

పెదపారుపూడి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడును పెదపారుపూడి మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచూరి ప్రభుదాసు (బుడ్డాలు) మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలోని కార్యాలయంలో మంత్రిని కలసి టీడీపీ ఆధ్వర్యంలో ఎస్సీలకు అందుతున్న పథకాలను గురించి ఆయనతో చర్చించారు.

దివ్యాంగుల పింఛన్లు తొలగించడం దారుణం

గుడివాడ : రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల పింఛన్లు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఎం మండల కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాలో డీఎంహెచ్‌వో 1097 మందికి సదరం సర్టిఫికేట్‌లున్నాయని, వాటిని తగ్గించేందుకు సదరం సర్టిఫికేట్ల పేరుతో విచారణ చేస్తూ తగ్గించాలని చూస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 10శాతం మేర పింఛన్‌దారులకు నోటీసులిచ్చారన్నారు. పింఛన్లలో కోత విధించిన స్థానంలో ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పి.రజిని, రేపాని కొండ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సీఐటీయూ నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూన ఎదుగుదల ఓర్వలేకే అవాస్తవాలు ప్రచారం

గుడివాడ : బీసీ నాయకుడైన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎదుగుదలకు చూసి ఓర్వలేక కొందరు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఆరోపించారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆవేదన, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం నేరమా అని ప్రశ్నించారు. మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవహేళన చేసే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు, పేటీఎం బ్యాచ్ కావాలనే అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కళింగ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు సింగవరపు ప్రభాకర్, నాయకులు దానేటి సన్యాసిరావు, మూల అచ్యుతరావు, అక్కారావు, చంద్రశేఖర్, వీరభద్రరావు, రాము, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

నందివాడ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉంచుతున్న డిప్యూటీ ఎంపీడీవో అమీర్ మీర్జా బాషకు, జిల్లా స్థాయి అవార్డు మంత్రి కొల్లు రవీంద్ర, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతులమీదుగా ఆగస్టు 15 సందర్భంగా అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం మండల ఎంపీడీవో మల్లేశ్వరి, పంచాయతీ కార్యద ర్శులు , సచివాలయ సిబ్బంది దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు అరిపిరాల పంచాయతీ కార్యదర్శి స్వరాజలక్ష్మి, దండిగానపూడి పంచాయతీ కార్యదర్శి లీలా కృష్ణా, ఇలపర్రు పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, జనార్ధనపురం మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, కుదరవల్లి పంచాయతీ కార్యదర్శి సుధీర్, నందివాడ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవళిక, పెదలింగాల వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, పొలుకొండ విలేజ్ సర్వేయర్ దుర్గా ప్రసాద్, పుట్టగుంట షిషరీష్ అసిస్టెంట్ మాధవి రూపలత, రుద్రపాక పంచాయతీ కార్యదర్శి అహ్మద్ బేగ్, తమిరిశ ఫిషరీష్ అసిస్టెంట్ జోహాన్ సామేలు, తుమ్మలపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళీకు ఎంపిడివో మల్లేశ్వరి ఉత్తమ అవార్డులు అందించి శాలువాలతో సత్కరించారు.



నందివాడలో అవార్డులు అందుకున్న అధికారులను సత్కరిస్తున్న మల్లేశ్వరి

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● పీహెచ్‌సీ వైద్యాధికారి దీప్తి



రామన్నపూడిలో రోగులను పరీక్షిస్తున్న దీప్తి

గుడివాడ రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి దీప్తి పేర్కొన్నారు.. బుధవారం రామన్నపూడి గ్రామంలో సబ్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేషంట్లను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సబ్ సెంటర్‌లోకి ఏఎన్ఎంలతో కలసి మహిళా పేషంట్లను, పిల్లలను పరీక్షించి వారికి మందులతోపాటు బలమైన ఆహారం ఏ విధంగా తీసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో వైరల్ ఫీవర్లు లేవని, భయపడాల్సిన పని లేదన్నారు. ఏరోజు వండిన ఆహారం ఆ రోజు తీసుకుంటే వ్యాధులు దరిచేరవని తెలిపారు. నిల్వ ఉంచి ఫ్రిజ్‌లో రోజులకొలది నిల్వ ఉంచిన ఆహారం తీసుకోవద్దని తెలిపారు. బయట ఆహార పదార్థాలు తీసుకోవద్దని తెలిపారు. మండలంలోని మోటూరు, రామన్నపూడి సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, వైద్య సంబంధిత సమస్యలు ఉంటే వైద్యసేవలు పొందాలన్నారు. వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేఖగుప్తాపై దాడి హేయమైన చర్య

గుడివాడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి) : ప్రజాసమస్యలపై వినతులు స్వీకరిస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖగుప్తాపై దుండగుడు దాడి చేయడం హేయమైన చర్య అని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ(గాంధీ) బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేఖగుప్తా ఢిల్లీలో దేశవ్యతిరేకులను ఖాళీ చేయించి దేశభద్రతకు ముప్పులేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఆమె త్వరగా కోలుకునివిధుల్లో చేరి ప్రజాసమస్యల పరిష్కారానికి ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సూరే గాంధీ డిమాండ్ చేశారు.

జనసేన ఇన్‌చార్జి జన్మదిన వేడుకలు

పామర్రు : స్థానిక లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్లో బుధవారం జనసేన పామర్రు నియోజక వర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరేష్ ఎమ్మెల్యే కూమార్‌రాజాతో కలసితన జన్మదిన వేడుక కేకును కట్‌చేసి అందరికీ పంచి పెట్టారు.

పేర్ని కృష్ణమూర్తికి సత్కారం

పెదపారుపూడి: వైసీపీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల యువజన విభాగం కో-ఆర్డినేటర్‌గా నియమితులైన పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)ను పెదపారుపూడి మండల నాయకులు కలసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి పేర్ని నాని కుమారుడు కృష్ణమూర్తి మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా సారధ్యం వహిస్తూ ప్రస్తుతం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో గల నూతన ఐదుజిల్లాల్లో పార్టీ పటిష్ట పడుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు గోగం సురేష్, పార్టీ నాయకుడు గోళ్ల సోమేశ్వరరావు, వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీకుర్తి వరప్రసాద్ తదితరులు మచిలీపట్నంలో పేర్ని కిట్టును కలసి అభినందనలు తెలియజేసి సత్కరించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు

✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,

డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234



GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-209477

24/7 అంబులెన్స్ సర్వీస్

వేలంగణీమాత అంబులెన్స్ సర్వీస్: A/C వెంటిలేటర్ & రన్నింగ్ ఫ్రీజర్ బాక్స్ సదుపాయం కలదు. ఆల్ ఇండియా అంబులెన్స్ సర్వీస్ కలదు. ✆ 93911 15067, 88815 38888

AJB-209479

LAND FOR SALE

★ మచిలీపట్టణం నందు, ఓల్డ్ హౌజింగ్ బోర్డు కాలనీలో 365 చ.గ.ఉత్తర దిక్కు (North). ఖాళీ స్థలం అమ్మబడును. Phone: 9848850153.

AJH-2836

EDUCATION

PRABHAS COLLEGES, VJA: REGULAR/DIST/ ONLINE: MBA, MCA, MA, M.Com, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.:10-8-2025. Ph: 99634 72800, 99634 72819, 94935 32525.

AJB-81

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మింపబడిన /క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331. మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.



పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం

సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 525

23న లక్ష తులసీ పూజ

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బచ్చుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 23న లక్ష తులసీ పూజ నిర్వహిస్తామని ఆలయ ఈవో జి.వెంకట కృష్ణారావు తెలిపారు. ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా 22న ఉదయం 9 గంటలకు సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్తేవి రవికాంత్ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి జరుపుకోండి: ఎస్పీ

మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. చవితి పందిళ్ల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

పేదల వైద్యానికి ప్రథమ ప్రాధాన్యం

● ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి తొలి ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో నియోజకవర్గంలో 101 మందికి మంజూరైన రూ.82,03,433 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల వైద్య ఖర్చులకు ఉదారంగా సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ నాయకులు మండలి వెంకట్రామ్, కూటమి నేతలు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించండి

ఘంటసాల: అతి ప్రాచీన దేవాలయమైన ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జునస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని శ్రీకాకుళం గ్రామానికి చెందిన టీడీపీ నేతలు బుధవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. దేవాలయం లోతట్టుగా ఉండటంతో కృష్ణానదికి వరదలు వచ్చినపుడు, భారీ వర్షాలు కురిసినపుడు గర్భాలయంలోకి నీరు చేరుతోందని, స్వామి ధూపదీప నైవేద్యాలకు అంతరాయం ఏర్పడుతోందని శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా) వివరించారు. కుంపటి చిట్టిబాబు, శీలం శ్రీనివాస్, దాసం రామకృష్ణ, సీతారామరాజు, రావూరి వాసు, బోయిన మణి, కొండవీటి కోటి, మేక పుల్లయ్య, ఘంటసాల గణేష్, గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మితిమీరిన శబ్దాలతో ద్విచక్రవాహనాలు నడిపితే చర్యలు

● డీఎస్పీ సీహెచ్ రాజా హెచ్చరిక



సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న రోడ్డు రోలర్

మచిలీపట్నం క్రైమ్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): 'ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లను మార్చడం, మితిమీరిన శబ్దాలతో నడపడం నేరం. అటువంటివారిని సహించేది లేదు.' అని డీఎస్పీ సీహెచ్ రాజా హెచ్చరించారు. ఇటీవల ట్రాఫిక్ సీఐ సున్న రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 100 ద్విచక్రవాహనాలకు ఉన్న మాడిఫై చేసిన సైలెన్సర్లను తొలగించారు. వాటిని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో బుధవారం రోడ్‌రోలర్ సాయంతో ధ్వంసం చేశారు. 'కంపెనీ సైలెన్సర్లను తొలగించి అధిక సౌండ్ వచ్చే సైలెన్సర్లను మార్చిన వాహనదారులతో పాటు మెకానిక్‌పైనా క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. శబ్ద కాలుష్యం సృష్టించే వాహనం, వాహనచోదకుడికి రూ.1500 జరిమానా విధిస్తాం. రెండోసారి శబ్ద కాలుష్యానికి కారణమైతే రూ.3వేలు వరకు జరిమానా విధిస్తాం.' అని డీఎస్పీ హెచ్చరించారు.

ఎడ్లంకలో టీడీపీ నేతల పర్యటన

● ప్రభుత్వం ఆదుకుంటుందని గ్రామస్థులకు భరోసా

అవనిగడ్డ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కృష్ణానది వరదల కారణంగా దెబ్బతిన్న ఎడ్లంక గ్రామాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని బుధవారం గ్రామస్థులకు టీడీపీ నేత బొబ్బా గోవర్ధన్, దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఎడ్లంక గ్రామంలో బుధవారం టీడీపీ బృందం పర్యటించింది. వరసగా వస్తున్న వరదల కారణంగా తాము పూర్తిగా నష్టపోయామని భయంతో బతుకుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నదీ పాతానికి గురవుతున్న ప్రాంతాన్ని టీడీపీ నేతలు పరిశీలించారు. ఇప్పటికప్పుడు గ్రామం చుట్టూ రాళ్ల ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. నది కోత చూస్తుంటే గ్రామంలో ఉండాలంటే భయం కలుగుతోందని తమకు వేరే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఎడ్లంక దీవి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపిస్తోందని త్వరలోనే కోత నివారణపై అధ్యయనం ప్రారంభమతోందని బొబ్బా గోవర్ధన్ తెలిపారు. పరుచూరి దుర్గాప్రసాద్, ఘంటసాల రాజమోహనరావు, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, కొల్లూరి వాసు, గ్రామస్థులు బాలస్వామి, మునిపల్లి రాజేంద్రప్రసాద్, పాలేపు దుర్గారావు, పాలెపు సామ్రాజ్యం, ప్రకాశం పాల్గొన్నారు.

యోగా రాష్ట్ర పోటీలకు జిల్లా నుంచి ముగ్గురు ఎంపిక

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): యోగాసనాస్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పత్తిపాడు ఆశ్రమంలో ఈనెల 21 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించే యోగా రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి ఎంపికయిన ముగ్గురు యోగా మాస్టర్లను బుధవారం డీఆర్వో కె.చంద్రశేఖరరావు అభినందించి, పోటీలకు సాగనంపారు. ఉయ్యూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో కె.రమేష్, మద్దాలి చింతయ్య, రేవతి రాష్ట్రస్థాయికి ఎంపికయినట్టు యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన వారు విజయవాడ సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో సెప్టెంబరులో నిర్వహించే జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని రాష్ట్ర పోటీల నిర్వాహకురాలు, నాగార్జున విశ్వవిద్యాలయం హెచ్‌వోడీ రాధిక తెలిపారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

చల్లపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించే సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. చండ్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడువేల మంది జనసేవాదళ్ వలంటీర్లతో కవాతు నిర్వహిస్తామని తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులు డి.రాజా, కె.నారాయణ పాల్గొంటారన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు ఉన్నారు.

జనసేవాదళ్ శిక్షణ ప్రారంభం

జనసేవాదళ్ శిక్షణ శిబిరాన్ని సీఆర్ వికాసకేంద్రంలో బుధవారం జనసేవాదళ్ జిల్లా కమాండర్ అడ్డాడ ప్రసాద్‌బాబు ప్రారంభించారు. శిక్షణ పొందిన వలంటీర్లు ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభల్లో కవాతులో పాల్గొంటారని ప్రసాద్‌బాబు వివరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

నాగాయలంక, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): తలగడదీవి జడ్పీ పాఠశాలకు చెందిన ఆరుగురు పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు గణపేశ్వరం కెనరా బ్యాంక్ రూ.24 వేలను బుధవారం పాఠశాలలో అందించింది. 5, 6, 7 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేలు, 8,9,10 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.5 వేలను హెచ్ఎం బి.శివరామకృష్ణ, వర్రే రాంబాబుతో బ్యాంక్ మేనేజర్ టి.జె.ఫణికుమార్ అందజేయించారు.

ధర్మ పరిరక్షణకు కట్టుబడిన ప్రభుత్వమిది

● పరాసుపేట ఆంజనేయస్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



పరాసుపేట ఆంజనేయస్వామి దేవస్థానం పాలకమండలిని అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పరాసుపేట ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలక మండలి అధ్యక్షుడిగా బుధవారం ఆలపాటి రమేష్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ప్రాగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. మంత్రికి వేద పండితులు, ఆలయ ఈవో తిక్కిశెట్టి రామమోహనరావు స్వాగతం పలికారు. పాలకవర్గ సభ్యులుగా ఐలా శివనాగేశ్వరరావు, మోపర్తి ఉమాదేవి, విశ్వనాథపల్లి నాగరాజు, నందిపాముల శ్రీనివాస్, జంపాని కనకదుర్గారాజేష్, మానేపల్లి ఉషారాణి, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా అగ్నిహోత్రం బద్రీనాథ్ ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో రూ.3 కోట్ల 58 లక్షల సీఎంఆర్ఎఫ్ అందజేత

మచిలీపట్నం టౌన్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలో 267 మందికి రూ.3 కోట్ల 58 లక్షల 60వేల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వర్రెగూడెంలో నివసిస్తున్న అబ్బాస్ హుస్సేన్ మోచిప్ప ఆపరేషన్‌కు రూ.78వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును మంత్రి కొల్లు రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ అందజేశారు. 3వ డివిజన్‌లోని గంగులవారితోటలో నివసిస్తున్న మోదుగమూడి వెంకటలక్ష్మి మోచిప్ప ఆపరేషన్ నిమిత్తం రూ.లక్షా 20వేల చెక్కును అందజేశారు.

సహకార సంఘాలు రైతులకు అండగా నిలవాలి



వక్కలగడ్డ సొసైటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మల్లుపెద్ది దుర్గామహేష్(నాని)



మాజేరు సొసైటీ ఛైర్మన్ తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, సభ్యులను సన్మానిస్తున్న మండలి వెంకట్రామ్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు,

చల్లపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాలు రైతులకు అండగా నిలవాలని, పీఏసీఎస్ త్రిసభ్య కమిటీలు పారదర్శకమైన పాలనతో సొసైటీలను అభివృద్ధి బాటలో నడిపించాలని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన నేత మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ నేత బొబ్బా గోవర్ధన్ సూచించారు. మాజేరు, వక్కలగడ్డ సొసైటీల త్రిసభ్య కమిటీల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. వక్కలగడ్డ సొసైటీ ఛైర్మన్‌గా మల్లుపెద్ది దుర్గామహేష్(నాని), సభ్యులుగా మట్టా రమేష్, బట్టు ప్రసాదరావు ప్రమాణస్వీకారం చేశారు. మోర్ల రాంబాబు, నిడమానూరి దిలీప్‌కుమార్, తోట కనకదుర్గ, పైడిపాముల కృష్ణకుమారి, మట్టా కోమలి, యార్లగడ్డ లంకబాబు, గుత్తికొండ వంశీకృష్ణ, బొందలపాటి వీరబాబు, పరుచూరి సుభాష్‌చంద్రబోస్, యార్లగడ్డ శ్రీనివాసరావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీఈవో పి.వెంకటేష్‌బాబు, పాల్గొన్నారు. మాజేరు సొసైటీ ఛైర్మన్‌గా తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, సభ్యులుగా తిరుమలశెట్టి నాగరాజశేఖర్, యార్లగడ్డ శ్రీరామచంద్రమూర్తి బాధ్యతలు చేపట్టారు. జనసేన లీగల్‌సెల్ నాయకుడు రాయపూడి వేణుగోపాలరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ కళ్లేపల్లి లక్ష్మి, కుమార్‌రాజా, చోడగం విమల్‌కృష్ణ, తుంగల మురళి, సీఈవో ఎస్ఎస్ చక్రపాణి పాల్గొన్నారు.

బడేవారిపాలెం పీఏసీఎస్ ఛైర్మన్‌గా మర్రి గంగయ్య



కర్షక మిత్ర, రైతు నేస్తం చెక్కును రైతులకు అందిస్తున్న చిలకలపూడి పాపారావు, మండలి వెంకట్రామ్, త్రిసభ్య కమిటీ

కోడూరు: బడేవారిపాలెం పీఏసీఎస్ ఛైర్మన్‌గా మర్రి గంగయ్య, సభ్యులుగా గాదె భాస్కరరావు, నడకుదిటి రాజగోపాలరావు ప్రమాణస్వీకారం చేశారు. మండలి వెంకట్రామ్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు పాల్గొన్నారు. కర్షక మిత్ర, రైతు నేస్తం పథకాల ద్వారా రూ.95 లక్షలు రుణాల చెక్కును రైతులకు అందజేశారు. పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, దివి ఏఎంసీ వైస్ ఛైర్మన్ రాజనాల వీరబాబు, సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, కొండవీటి సునీత, సీఈవో బడే సురేష్ పాల్గొన్నారు.

బందరుకోట పీఏసీఎస్ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాసరావు



బందరుకోటలో త్రిసభ్య కమిటీ ఛైర్మన్, సభ్యులను సత్కరిస్తున్న నాయకులు

మచిలీపట్నం టౌన్: బందరుకోట పీఏసీఎస్ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాసరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా బడే వెంకటరమణ, బొడ్డు చినవెంకటస్వామి పదవీ బాధ్యతలు స్వీకరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల బోసుబాబు, నగర ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్‌కుమార్, శివగంగ పీఏసీఎస్ అధ్యక్షుడు పిప్పళ్ల వెంకట కాంతారావు, మామిడిబత్తుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, పంతం గజేంద్రరావు, సంఘ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

ముంపు బారిన పడిన పొలాల్లో బూస్టర్ డోస్ వేయాలి



నెలకుర్రులో పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు ముంపు బారిన పడిన వరి పొలాల్లో బూస్టర్ డోస్ కింద యూరియా, పొటాష్ అదనంగా వేయాలని ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కె.నాగేంద్ర, డాక్టర్ ఎన్.వెంకటలక్ష్మి సూచించారు. బుధవారం బందరు మండలం నెలకుర్రు, సింహాచలం గ్రామాల్లోని పంట పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు మత్స్యశాఖాధికారి యశ్వంత్‌కుమార్, మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీరామ్‌కుమార్ సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

వాణిజ్య పంటల్లో సస్యరక్షణ చర్యలపై అవగాహన



అరటితోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మోపిదేవి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వాణిజ్య పంటలైన కంద, పసుపు, అరటి తోటల్లో సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మంజువాణి, కృష్ణవేణి సూచించారు. బుధవారం బొబ్బర్లంక, కొక్కిలిగడ్డ, మోపిదేవిలంక, కె.కొత్తపాలెం గ్రామాల్లో వారు పర్యటించారు. పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పసుపు పంటలో సూక్ష్మధాతు లోపాలు, జింక్ లోపం కనిపిస్తున్నాయని, వీటి నివారణకు సూక్ష్మధాతు మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. వీటితోపాటుగా 50 కేజీల యూరియా, 40 కేజీల పొటాష్, 250 కేజీల వేప పిండిని వేస్తే తెగుళ్ల సమర్థవంతంగా నివారించుకోగలమని తెలిపారు. ఉద్యానశాఖ సచివాలయ ఉద్యోగి నారాయణ ఉన్నారు.

వంగ, బంతి తోటల క్షేత్ర పరిశీలన

ఘంటసాల: కొడాలిలో సాగు చేస్తున్న వంగ, బంతి తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వి.మంజువాణి, జి.కృష్ణవేణి బుధవారం పరిశీలించారు. పూత, కాపు దశలో ఉన్న వంగ తోటను పరిశీలించి రసం పీల్చే పురుగుల నివారణకు తగు సూచనలు అందజేశారు. పురుగు ఆశించిన కొమ్మల చివర్లను తుంచి క్రోఫినోఫాస్ 2ఎంఎల్ మందును ఒక లీటరు నీటితో కలిపి పది రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలని సూచించారు. బంతితోట మొక్క పెరిగిన 40వ రోజున ప్రధాన కాండం చివర్లను తుంచి వేయాలని, దాని వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు సూచించారు. వీఏఏ చక్రవర్తి, రైతులు పాల్గొన్నారు.


కలుపు నిర్మూలనతో చీడపీడల నివారణ

చల్లపల్లి: వరిలో సకాలంలో కలుపును నిర్మూలించుకోకపోతే చీడపీడల ఉధృతి పెరిగి, పెట్టుబడి ఖర్చులు పెరగటంతోపాటు దిగుబడులు, నికర ఆదాయం తగ్గుతుందని ఏవో కె.మురళీకృష్ణ తెలిపారు. యార్లగడ్డ, వెలివోలు గ్రామాల్లో బుధవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. వరి పంటలో కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వీఏఏ వి.అనిల్, బి.సత్యదేవ్, రైతులు పాల్గొన్నారు.

ఆక్వా రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

● రైతు సంఘం జిల్లా కార్యదర్శి రావి వెంకటేశ్వరరావు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆక్వా రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆక్వా రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆక్వా రైతు సంఘం నాయకుడు రావి వెంకట్రావు అన్నారు. ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, నాయకులు పుప్పాల నరసింహారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శివనాగేంద్రం, ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, అజయ్‌ఘోష్, సీఐటీయూ నాయకులు బి.సుబ్రహ్మణ్యం, కొడాలి శర్మ, వై.నరసింహారావు, ఎం.ఎస్.నారాయణ తదితరులు మాట్లాడారు. ఈనెల 25న శుభం కల్యాణ మండపంలో కార్మిక, ఉద్యోగుల సమస్యలపై సదస్సు నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు తెలిపారు. సెప్టెంబరు 13,14 తేదీల్లో సీఐటీయూ జిల్లా మహాసభలు జరుగుతాయన్నారు.



విజయవాడ : జయరామ్

బెంజిసర్కిల్ : క్యాపిటల్ సినిమాస్	విజయవాడ : ఊర్వశి INOX
ఎంజిరోడ్ : లైలా INOX	పాయకాపురం : రవీంద్రసినిమాస్
లబ్బీపేట : పీవీపి సినీపోలీస్	మచిలీపట్నం : మినిరేవతి
లబ్బీపేట : పీవీఆర్‌సినిమాస్	మచిలీపట్నం : వరం PVR INOX
పటమట : LEPL INOX	గుడివాడ : భాస్కర్
అశోక్‌నగర్ : పవర్‌సినీపోలీస్	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్ సినిమాస్



GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-209477

LAND FOR SALE

★ మచిలీపట్టణం నందు, ఓల్డ్ హౌజింగ్ బోర్డు కాలనీలో 365 చ.గ.ఉత్తర దిక్కు (North). ఖాళీ స్థలం అమ్మబడును. Phone: 9848850153.

AJH-2836

EDUCATION

» PRABHAS COLLEGES, VJA: REGULAR/DIST/ ONLINE: MBA, MCA, MA, M.Com, M.Sc., BCA, BBA, B.Sc., BA, ADMS. L.Dt.:10-8-2025. Ph: 99634 72800, 99634 72819, 94935 32525.

AJB-81

24/7 అంబులెన్స్ సర్వీస్

» వేళంగణీమాత అంబులెన్స్ సర్వీస్: A/C వెంటిలేటర్ & రన్నింగ్ ఫ్రీజర్ బాక్స్ సదుపాయం కలదు. ఆల్ ఇండియా అంబులెన్స్ సర్వీస్ కలదు. ✆ 93911 15067, 88815 38888

AJB-209479

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి





ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మచిలీపట్నంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మచిలీపట్నం టౌన్/నాగాయలంక/చల్లపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం మచిలీపట్నంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ నివాళులర్పించారు. కోకా ఫణిభూషణ్, చిలుకోటి ప్రసాద్, షేక్ అయూబ్, రెడ్రౌతు వెంకటనారాయణరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. నాగాయలంక సెంటర్‌లోని రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది రామ్మోహనరావు నివాళులర్పించారు. చల్లపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నేత మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు.

వైభవంగా గణపతి విగ్రహ ప్రతిష్ఠ



హోమం నిర్వహిస్తున్న పండితులు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నిజాంపేటలో బుధవారం జ్ఞాన గణపతిస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని ఘనాపాఠి విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రాచీన దేవాలయాన్ని పునరుద్ధరించారు. గణపతి హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో విగ్రహ కమిటీ ప్రతినిధులు టి.హరనాథ్, ఉమారాజ్యలక్ష్మి, డి.ఉదయకుమార్, జానకి దంపతులు స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమం జరిపారు.

పేకాట ఆడుతున్న 12 మంది అరెస్టు

పెడన, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నందమూరు జయంతి కాలనీలో భారీగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఇన్‌చార్జి ఎస్సై కె.వి.ఎన్.సత్యనారాయణ మంగళవారం రాత్రి తన సిబ్బందితో దాడి చేశారు. 12 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.74,366 స్వాధీనం చేసుకున్నారు.

మెట్ల రామ్మోహనరావుకు నివాళి

పెడన, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మాజీ కౌన్సిలర్ మెట్ల రామ్మోహనరావు వర్ధంతి కార్యక్రమం బుధవారం మునిసిపల్ కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కౌన్సిలర్ మెట్ల గోపీప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. రామ్మోహనరావు పేరిట అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌లో పేదలకు అన్నదానం చేశారు. కోడూరు శ్రీనివాసరావు, హఫీజ్, బొల్లా వెంకటేశ్వరరావు, యర్రా మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు

✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,

డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234